తెలుగు దినపత్రిక

ప్రభాత jayabheridaily.com

# జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

సంపుటి : 01
సంచిక : 09
పేజీలు : 8
వెల : 4

మల్కాజిగిరి

శుక్రవారం, 21-07-2023



**విలేకర్లు కావలెను**

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్‌లో
నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com

**9391 544 889** call me



2 మైనారిటీలకు లక్ష రూ. స్కీం





6 కిషన్ రెడ్డి అరెస్ట్.. హై డ్రామా





7 తెలుగు రాష్ట్రాల్లో ముసురు






# ఎడతెరిపి లేకుండా వానలు

**జయభేరి, హైదరాబాద్ :**

ఉత్తర తెలంగాణ ప్రజలకు రెడ్ అలర్ట్, కాదుకాదు డేంజర్ వార్నింగ్ ఇది, అప్రమత్తంగా లేకపోతే ఇబ్బందుల్లో పడటం ఖాయం. అవును, మీరు వింటున్నది నిజమే. తెలంగాణకు డేంజర్ వార్నింగ్ ఇచ్చింది వాతావరణశాఖ. 13 జిల్లాల్లో క్లౌడ్ బరస్ట్ ఖాయమని హెచ్చరించింది. మరో నాలుగైదు రోజులపాటు కుండపోత వర్షాలు కురుస్తాయని చెబుతోంది. ఇప్పటికే గోదావరి పరివాహక జిల్లాల్లో వరద నీరు పోటెత్తుతోంది. ముసురుపట్టి కురుస్తోన్న వర్షాలకు తోడు, ఎగువ నుంచి వస్తోన్న వరద ప్రవాహంతో వాగులు, వంకలు ఉగ్రరూపం దాల్చుతున్నాయ్!..ఉత్తర తెలంగాణకు రెడ్ అలర్ట్ ప్రకటించిన వాతావరణశాఖ.. ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. అలాగే, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, భద్రాద్రికొత్తగూడెం, సిద్దిపేట, కామారెడ్డి, జగిత్యాల, భూపాలపల్లి, నిజామాబాద్, కామారెడ్డి, వికారాబాద్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడనున్నట్టు చెప్పింది. ఆదిలాబాద్, కుమురంభీమ్, మంచిర్యాల, నిర్మల్, సిరిసిల్ల, మెదక్, మేడ్చల్, సంగారెడ్డి, రంగారెడ్డిలో భారీ వర్షాలు కురుస్తాయంటోంది వెదర్ డిపార్ట్‌మెంట్. రాగల 24 గంటల్లో వాయువ్య, పశ్చిమ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని.. వాతావరణ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది.భారీ వర్షాలకు కాళేశ్వరం, తాలిపేరు, కడెం, నిజాంసాగర్, మేడిగడ్డ ప్రాజెక్టులకు వరద నీరు పోటెత్తుతోంది. భద్రాచలం దగ్గరైతే గంటగంటకీ గోదావరి నీటి మట్టం పెరిగిపోతూ భయపెడుతోంది. ఇప్పటికే భద్రాద్రిలో స్నాన ఘట్టాలు, పర్ణశాల నీట మునిగాయ్!. దాంతో, భక్తులను, ప్రజలను అప్రమత్తం చేస్తూ హెచ్చరికలు జారీ చేశారు అధికారులు. గోదావరి, శబరి, మున్నేరు, కిన్నెరసాని ఉగ్రరూపం దాల్చడంతో యంత్రాంగాన్ని అలర్ట్ చేశారు మంత్రి పువ్వాడ.ఆదిలాబాద్ జిల్లాలో పెద్దవాగ, గుండి వాగు, దిండా వాగు ఉప్పొంగడంతో 52 గ్రామాలకు


మిగతా 2 లో


# బీఆర్ఎస్ పై యుద్ధం మొదలైంది

## ఆట మీరే మొదలు పెట్టారు - కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

- దమ్మంటే 50 లక్షల ఇండ్లు కట్టాలి
- పేదలకు ఇండ్లు కట్టేందుకు డబ్బులు ఉండవా ?
- 9 ఏండ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు
- రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఫైర్
- బాటసింగారం డబుల్ ఇండ్ల వద్దకు వెళ్లకుండా అడ్డుకోవడంపై కేసీఆర్పై మండిపాటు
- కల్వకుంట్ల కుటుంబం జైలులో గదులు రెడీ


2 లో





Jayabheridaily.com

ప్రభాత జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్‌లో
నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం

**9391 544 889** call me


# పోలీసుల వ్యవహార శైలిపై ఎన్నికల కమిషనర్ కు ఫిర్యాదు చేస్తా



- రాజకీయాలను ప్రభావితం చేసేలా పోలీసులు, రాజకీయ అనుబంధ సేవా సంస్థలతో పని చేయడం ఆక్షేపనీయం
- పోలీసులు స్వతంత్రంగా కార్యక్రమాలు నిర్వహిస్తే స్వాగతిస్తాం
- ఎన్నికల నియమావళి అమల్లోకి రానున్న తరుణంలో
- పోలీసుల తీరుపై జీవన్ రెడ్డి ఆగ్రహం
- అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి
- కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి


2 లో

ప్రభాత జయభేరి
jayabheridaily.com



## ప్రజల సౌకర్యం కోసం...

**జయభేరి, హైదరాబాద్:**

బోడుప్పల్ 5వ డివిజన్ భీమ్ రెడ్డి కాలనీ, ఎన్ఐఎన్ కాలనీ, ఐఐసిటి కాలనీ వాసుల కోసం టీఎస్ఆర్ టీ సి బస్ సర్వీసు లను కార్మిక శాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి టీఎస్ఆర్ టీ సి ఎండి సజ్జనార్ సహాయం తో స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి మన డివిజన్ కి టీఎస్ఆర్ టీ సి బస్ సర్వీసులను ఎన్ఐఎన్ కాలనీ లో పున:ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 5వ డివిజన్ వాసులు, డివిజన్ పెద్దలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.ఈ బస్సు సర్వీసు లను పున:ప్రారంభించడానికి కృషి చేసిన కార్మిక శాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి టీఎస్ఆర్ టీ సి ఎండి సజ్జనార్ కి కార్పొరేటర్ పద్మా రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డివిజన్ వాసులు, కాలనీ పెద్దలకు కుడా ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశారు.



## భారీ వర్షాల నేపథ్యంలో పీర్జాది గూడ కార్పొరేషన్ అలర్ట్

**జయభేరి, మేడిపల్లి :**

భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు, వరద ముంపు ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తూ ఇప్పటికే మన్సూన్ టీమ్స్ ని అలెర్ట్ చేసింది పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్. ఇప్పటికే సహాయక చర్యలలో మన్సూన్ టీమ్ క్షేత్ర స్థాయిలో శక్తి వంచన లేకుండా పనిచేస్తుంది.మరిన్ని రోజులు భారీ వర్షాలున్నాయన్న వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో చేపట్టవలసిన రక్షణ సంబంధిత సహాయక చర్యలను ఎప్పటికప్పుడు మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమీషనర్ వంశీ కృష్ణ, అధికారులతో టెలిఫోన్ ద్వారా తెలుసుకుంటూ పర్యవేక్షిస్తున్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది ఆపద సమయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలేవరూ అధైర్యపడొద్దని మీకు ఎలాంటి అవసరం ఉన్న పాలకమండలి అండగా ఉంటుందని పేర్కొన్నారు.



## 68వర్షాల నేపద్యం లో అప్రమత్తమైన తెలంగాణ వైద్యారోగ్య శాఖ

**జయభేరి, హైదరాబాద్ :**

రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ వైద్యారోగ్య శాఖ అప్రమత్తమైంది. అల్పపీడన ప్రభావంతో మరో నాలుగు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. మహబూబాబాద్, సూర్యాపేట, వరంగల్, హనుమకొండ, భద్రాద్రి, ఖమ్మం, జనగామ, యాదాద్రిలో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. భూపాలపల్లి, సంగారెడ్డి, మెదక్, మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్, వికారాబాద్‌లో భారీ వర్షాలు కురవనున్నాయి. దీంతో తెలంగాణలోని 5 జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. 10 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, 10 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అన్ని జిల్లాల వైద్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి హరీశ్ రావు ఆదేశించారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. కాగా, భారీ వర్షాల నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులతో ఆ శాఖ మంత్రి హరీశ్‌రావు ఇవాళ మధ్యాహ్నం 2 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. ప్రజారోగ్య పరిరక్షణ విషయంలో తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలపై సమీక్షించనున్నారు.

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఎడతెరిపి లేకుండా వానలు

రాకపోకలు నిలిచిపోయాయి. అటు, అటు మంచిర్యాల జిల్లాలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. బొగత జలపాతం ఉగ్రరూపం దాల్చడంతో పర్యాటకుల్ని ఆపేశారు ఫారెస్ట్ అధికారులు.రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో కూడా ఎడతెరిపి లేకుండా వాన పడుతోంది. రోజంతా నాన్‌స్టాప్‌గా జల్లులు పడుతూనే ఉన్నాయ్!. దాంతో, హైదరాబాద్‌లో యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు మంత్రి కేటీఆర్. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, ప్రాణఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అత్యంత భారీ వర్షాలు కురుస్తాయన్న హెచ్చరికలు ప్రజల్ని భయపెడుతున్నాయి. ఒకవేళ వాతావరణశాఖ అంచనాలే నిజమైతే వరద పోటెత్తడం ఖాయం. అందుకే, ముందే అలర్టైంది ప్రభుత్వం. ప్రజలంతా అలర్ట్‌గా ఉండాలంటూ హెచ్చరికలు జారీ చేసింది.

# బీఆర్ఎస్పై యుద్ధం మొదలైంది

## ఆట మీరే మొదలు పెట్టారు -కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**జయభేరి, హైదరాబాద్ :**

బీఆర్ఎస్పై యుద్ధం మొదలైందని కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ మొదలు పెట్టిన యుద్ధానికి తాము సిద్ధమన్నా రు. రెండు పడక గదుల ఇళ్ల పరిశీలనకు శంషాబాద్ నుంచి బాటసింగారం బయలుదేరిన కిషన్‌రెడ్డిని పోలీసులు అడ్డుకున్నారు. ఆపై అదుపులోకి తీసుకొని నగరంలోని వివిధ ప్రాంతాల్లో తిప్పుతూ.. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయం వద్ద విడిచిపెట్టారు. అనంతరం అక్కడ కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రెండు పడక గదుల ఇళ్ల గురించి తెలుసుకోవడానికి వెళ్లే హక్కు కూడా కేంద్ర మంత్రిగా తనకు లేదా? అని ప్రశ్నించారు. ఒక నేరస్థుడితో, ఉగ్రవాదితో ఎలా వ్యవహరిస్తారో.. ఇవాళ తనతో పోలీసులు అలా వ్యవహరించారని మండిపడ్డారు. ప్రశ్నించే గొంతులను ప్రగతి భవన్‌లో కూర్చొని అణిచివేస్తారా? అని దుయ్యబట్టారు. “ తెలంగాణలో పేద ప్రజలకు న్యాయం జరగడం లేదు. రెండు పడక గదుల ఇళ్లూ వారికి ఇవ్వడం లేదు. భారాసపై మా ఉద్యమం ఇంకా పూర్తి స్థాయిలో ప్రారంభించలేదు. బాటసింగారంలో మధ్యలోనే వదిలేసిన ఇళ్లను చూద్దామని బయలుదేరాం. శంషాబాద్ విమానాశ్రయం వద్ద నన్ను అడ్డుకున్నారు. పలువురు నేతలనూ అరెస్ట్ చేశారు. ఇవాళ ధర్నా, ఆందోళన కాదని చెప్పినా.. పోలీసులు మా పట్ల నియంతృత్వ ధోరణితో వ్యవహరించారు. బడుగు బలహీనవర్గాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు తెలుసుకోవడానికి వెళ్తే ఇలా వ్యవహరిస్తారా?

**తండ్రిని అడ్డం పెట్టుకొని మాకు పదవులు రాలేదు**

ఒక నేరస్థుడితో, ఉగ్రవాదితో ఎలా వ్యవహరిస్తారో.. నాతో అలా వ్యవహరించారు. పోలీస్ కమిషనర్, డీసీపీలు కలిసి అమానుషంగా ప్రవర్తించారు. కల్వకుంట్ల కుటుంబ పాలనలో ప్రజలు తమ నీడను తామే చూసుకొని భయపడాల్సి వస్తోంది. ఇచ్చిన హామీల్లో సీఎం కేసీఆర్ ఏ ఒక్కటీ అమలు చేయలేదు. ప్రజల ఆవేదన, ఆక్రోశం.. భాజపా నేతల అరెస్టులతో తగ్గదు. ఈరోజు యుద్ధం మొదలైంది. కల్వకుంట్ల కుటుంబం, భారాసతో యుద్ధానికి మేం సిద్ధం. ప్రజల సమస్యల తరఫున ఈ యుద్ధం కొనసాగిస్తాం. మా రాజకీయ జీవితమే పోరాటాలతో ప్రారంభమైంది. ఎన్నో సార్లు జైలుకు వెళ్లాం. తండ్రిని అడ్డం పెట్టుకొని మాకు పదవులు రాలేదు. భారాస పాపాలు పండాయి. తెలంగాణ మేధావులు, కవులు, కళాకారులు ఇవాళ్టి పరిణామాలపై ఆలోచించాలి” అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ కు దమ్ముంటే తెలంగాణలో 50 లక్షల ఇండ్లు కట్టాలని సవాల్ విసిరారు. 50 లక్షల ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం వాటా తెచ్చే బాధ్యత తనదేనన్నారు. బీఆర్ఎస్ ను గద్దెదించే వరకు పోరాటం చేస్తామన్నారు. ఖరీదైన ఇళ్లు కట్టుకోవడానికి, విమానాలు కొనడానికి కేసీఆర్ కు డబ్బులుంటాయి కానీ పేద ప్రజలకు ఇళ్లు కట్టడానికి డబ్బులుండవని ప్రశ్నించారు.పేదల పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. అరకొరగా కట్టిన ఇండ్లు కూడా 9 ఏళ్లుగా ఎవరికి ఇవ్వ లేదన్నా రు.

తొమ్మిది సంవత్సరాలైనా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేని, చేతకాని ప్రభుత్వం అంటూ విమర్శించారు. కేసీఆర్ అభద్రతాభావంతో ఉన్నారు కాబట్టే బీజేపీ నేతలను అరెస్ట్ చేశారని కిషన్ రెడ్డి మండిపడ్డారు.

**నన్ను చంపేయండి.. నేను ఇంటికి మాత్రం వెళ్ళను**

అంతకు ముందు ఆయన ఢిల్లీ నుంచి శంషాబాద్ఎయిర్పోర్ట్కు చేరుకోగానే.. పోలీసులు బాటసింగారంలోని



డబుల్ ఇండ్లను పరిశీలించేందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. కాగా భారీ వర్షంలోనూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. పోలీసులు అడ్డుకోవడం పట్ల ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఎన్ని అడ్డంకులు సృష్టించిన బాట సింగారం వెళ్లి తీరుతా. నేనేమైనా క్రిమినల్ నా? కేంద్ర మంత్రిని అడ్డుకుంటారా? పోలీసు వెహికిల్ అడ్డుపెట్టి ఆపుతారా? నిజాం కన్నా అధ్వానమైన పాలన ఇక్కడ ఉంది’ అని మండ్డిపడ్డారు. 75 ఏళ్ల భారతదేశ చరిత్రలో తొలిసారిగా ఓ కేంద్ర కేబినెట్ మంత్రిని ప్రజా సమస్యలను పరిశీలించేందుకు వెళ్తుండగా అక్రమంగా అరెస్టు చేశారని, పార్లమెంటు స్పీకర్ కు ఫిర్యాదు చేస్తానన్నారు. కేసీఆర్ తొత్తుల్లాగా కాకుండా ప్రజా సేవకుల్లా పోలీసులు వ్యవహరించాలన్నారు. కేంద్రమంత్రి కాన్వాయ్ కు డీసీఎంను అడ్డంపెట్టి ఆపేంత అవసరం ఏమొచ్చింది? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో దౌర్జన్య పాలన నడుస్తోందన్నారు. కల్వకుంట్ల కుటుంబం జైలులో గదులు రెడీ చేసుకోవాలని హెచ్చరించారు. కల్వకుంట్ల కుటుంబ పాలనలో రాష్ట్రంలో ఎమర్జెన్సీ తరహా పరిస్థితులు ఏర్పడ్డాయని కిషన్ రెడ్డి విమర్శించారు. అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రఘునందన్ రావులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# మైనారిటీలకు లక్ష రూపాయల స్కీం

**జయభేరి, హైదరాబాద్ :**

జలవిహార్ లో మైనార్టీనేతల సమావేశంలో మంత్రులు హరీష్ రావు,మహమూద్ అలీ,ఎంపీ రంజిత్ రెడ్డి,ఎమ్మెల్యేలు షకీల్, దానం నాగేందర్, ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్, పలు మైనార్టీ కార్పొరేషన్ల చైర్మన్లు పాల్గొన్నారు. పలు మైనార్టీ కార్పొరేషన్లకు చైర్మన్లుగా నియమితులైనవారిని మంత్రులు సన్మానించారు. మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ మైనార్టీలను సీఎం కేసీఆర్ ఎంతో గౌరవిస్తారు. రెండు పర్యాయాలు మహమూద్ అలీని మంత్రిగా చేశారు. గంగ జమున తహజిబ్ అమలు చేస్తున్నారు మన సీఎం కేసీఆర్. హిందువులకు కల్యాణ లక్ష్మీ తెచ్చినట్టు మైనార్టీల కోసం షాది ముబారక్ తెచ్చారు. మైనార్టీల కోసం లక్ష రూపాయల స్కిం ముఖ్యమంత్రి పరిశీలనలో ఉంది. త్వరలో స్కీమ్ అవలవుతుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీలకు అందించనున్న శుభవార్త. కాంగ్రెస్ పార్టీ చెప్పేది ఒకటి చేసేది ఒకటి. దేశంలో ఇప్పటికి ముస్లింలు ఇంకా పేదవారిగానే ఉన్నారు ఇదంతా కాంగ్రెస్ పార్టీ పాలన వల్లనే. ఈ బడ్జెట్ లో 2200 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టినము. ఒక్క సంవత్సరం లో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పెట్టిన బడ్జెట్ కాంగ్రెస్ పార్టీ పది సంవత్సరాలలో కూడా పెట్టలేదు. మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్



లో ఇంగ్లీష్ తో పాటు ఉర్దూ కూడా అందుబాటులో ఉంది. రెసిడెన్షియల్ స్కూల్స్ కాలేజీలు ఏర్పాటు చేసి మంచి విద్య అందిస్తున్నామని అన్నారు. మైనార్టీ విద్యార్థులు డాక్టర్లు ఇంజినీర్లు గా ఎదుగుతున్నారు.. సల్వా ఫాతిమా ను పైలట్ అవుతానంటే అడిగిన వెంటనే సీఎం కేసీఆర్ డబులు ఇచ్చి పైలట్ చేశారు ఇప్పుడు ఆ అమ్మాయి నెలకు 5 లక్షలు సంపాదిస్తుంది. ముస్లింల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు తెచ్చారు. అమ్మాయిలు ఎక్కువగా చదువుతున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే. అమ్మాయిల కోసం రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసి విద్య అందిస్తున్నము. నీట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఎగ్జామ్స్ ఉర్దూలో నిర్వహించాలని అడిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కరే. 20 లక్షలు ఓవర్సిస్ స్కాలర్ షిప్ ఇచ్చి విదేశాల్లో చదివిస్తున్నము. రంజాన్ గిఫ్టులు, అజ్మీర్ దర్గా లో 5 కోట్లు కేటాయించి ఒక భవనం నిర్మిస్తున్నారు. అన్ని మతాల ప్రజలను సమానంగా చూస్తున్న ఒకే ఒక్క సీఎం కేసీఆర్. రంజాన్ పండుగ సందర్భంగా ధవాత్ ఏ ఇఫ్టర్ అన్ని జిల్లాలో ఇస్తున్నమని అన్నారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం పనిచేస్తున్న పార్టీ బీఆర్ఎస్ పార్టీ సీఎం కేసీఆర్ మాత్రమేనని అన్నారు.

## వర్షాలు ఆగిపోయే వరకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సెలవులు ప్రకటించాలి

**జయభేరి, హైదరాబాద్ :**

విద్యార్థిని విద్యార్థుల తల్లి తండ్రుల కోరిక మేరకు తెలంగాణలో వర్షాలు ఆగిపోయే వరకు ప్రభుత్వ. ప్రైవేట్ పాఠశాలలు సెలవులు ప్రకటించాలని,అలాగే ప్రభుత్వ ప్రైవేటు స్కూల్స్ కాలేజీలతో పాటు యూనివర్సిటీలకు సెలవులు ప్రకటించాలని మేడ్చల్ జిల్లా బీజేపి అధికార ప్రతినిధి గాలి సంపత్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.గత రెండురోజులనుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలలోని నీరు రోడ్లపై ఎక్కువగా ప్రవహిస్తున్నప్పుడు మ్యాన్ హోల్స్ తెరిచి ఉంటాయి, ఎక్కువగా ప్రవహించే వరదనీటితో రోడ్లన్నీ గుంతల మయంగా మారుతాయి, ఈదురు గాలులతో చెట్లు కరెంటు స్థంబాలు రోడ్ల మీద పడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.అదే విదంగా ప్రైవేట్ పాఠశాలలు వర్షాలు తగ్గుముఖం పట్టేవరకు స్వచ్ఛందంగా సెలవులు ప్రకటించాలని వర్షాల ప్రభావంతో విద్యార్థిని విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకూడదు అనే భావనతో పలు ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలతో మాట్లాడటం జరిగిందని తెలిపారు. కావున అత్యవసరం అయితే తప్ప బయటకు రాకుండా అప్రమత్తంగా ఉండాలి అని గాలి సంపత్ యాదవ్ రాష్ట్ర ప్రజలకు, పిల్లల తల్లిదండ్రులను కోరారు.



## కుదిపేసిన మణిపూర్ అంశం.. ఉభయ సభలు రేపటికి వాయిదా

**జయభేరి, న్యూ ఢిల్లీ :**

హింస, అల్లర్లతో అట్టుడుకుతున్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్ అంశం పార్లమెంట్ కుదిపేస్తోంది. ఆ రాష్ట్రంలో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనతో ఎగువ, దిగువ సభల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఉదయం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కాగా.. మణిపూర్ పరిస్థితిపై చర్చించాలంటూ ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. దీంతో ఉభయ సభల్లో గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో ఉభయ సభలు శుక్రవారానికి వాయిదా పడ్డాయి.పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు గురువారం ఉదయం ప్రారంభమైన విషయం తెలిసిందే. ఉదయం 11 గంటలకు ఉభయ సభలు సమావేశమయ్యాయి. లోక్ సభలో స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభలో చైర్మన్ జగ్ దీప్ ధన్ఖడ్ సభా సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆ తర్వాత ఇటీవలే మృతి చెందిన సిట్టింగ్ సభ్యులు, మాజీ ఎంపీలకు ఉభయ సభలు సంతాపం ప్రకటించాయి. లోక్ సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. ఆ వెంటనే రాజ్యసభ ను కూడా మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు. తిరిగి ఉభయ సభలు ప్రారంభం కాగానే ప్రతిపక్షాలు మణిపూర్ పరిస్థితిపై చర్చించాలని పట్టుబడ్డాయి. చైర్మన్ ఎంత చెప్పినా వినకుండా విపక్షాలు సభలో నిరసనకు దిగారు. రాజ్యసభ 2 గంటలకు వాయిదా పడింది. ఆ తర్వాత కూడా నిరసనలు కొనసాగడంతో చైర్మన్ సభను రేపటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. అటు లోక్ సభలోనూ ఇదే పరిస్థితి. మణిపూర్ పరిస్థితిపై ప్రధాని స్పష్టమైన ప్రకటన చేయాలంటూ విపక్ష నేతలు పట్టుబడటంతో గందరగోళం నెలకొంది. దీంతో సభను రేపటికి వాయిదా వేస్తూ స్పీకర్ ప్రకటించారు.

# పోలీసుల వ్యవహార శైలిపై ఎన్నికల కమిషనర్ కు ఫిర్యాదు చేస్తా

**జయభేరి, జగిత్యాల :**

ఎల్.ఎం కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ తో కలిసి పోలీసులు కార్యక్రమాలు నిర్వహించటంపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. గురువారం తన నివాసం, ఇందిరా భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు జరుగనున్న తరుణంలో ప్రభుత్వ ఉద్యోగులు ఏ శాఖకు చెందిన వారైనా నిష్పక్షపాతంగా వ్యవహరించడం ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ఉద్యోగుల బదిలీల ప్రక్రియ చేపట్టాలని ఇప్పటికే ప్రభుత్వానికి సూచించడంతో ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఎన్నికల్లో రెవెన్యూ శాఖ, పోలీసు శాఖ ప్రధానమైనవని అన్నారు. ప్రభుత్వ అధికారులు, రెవెన్యూ, పోలీసులు శాఖలు నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సి ఉండగా ప్రజల్లో అపోహలు కలిగే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పోలీసు శాఖ ప్రజా సంబంధ కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమం, నిరుద్యోగులకు శిక్షణ నిర్వహించడాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు. అయితే ఎన్నికలు నియామవళి అమలుకు రానున్న తరుణం లో అధికారుల బదిలీల ప్రక్రియ జరుగుతున్న సమయంలో పోలీసులు నిర్వహించే కార్యక్రమాలు,రాజకీయాలను ప్రభావితం చేయడంపై ఎన్నికల కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. రాజకీయాలను ప్రభావితం చేసేలా పోలీసులు, సోషల్



సర్వీస్ సంస్థతో కార్యక్రమం నిర్వహించడం నాలుగు దశాబ్దాల తన రాజకీయ జీవితంలో ఎన్నడు చూడలేదని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. స్వచంద సంస్థలు సేవా కార్యక్రమాలు చేపట్టడం వారి హక్కు, సేవా కార్యక్రమాలు చేయవద్దని చెప్పడం లేదని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. అయితే స్వచ్ఛందంగా సంస్థలు సేవా కార్యక్రమాలు నిర్వహించు కోవడంపై తమకు ఎటువంటి అభ్యంతరాలు లేదన్నారు. సోషల్ ఆర్గనైజేషన్స్, రాజకీయాలకు అనుబంధంగా సంస్థలు రాజకీయాల్లో ప్రభావిత చేసే అవకాశం ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా, స్వతంత్రంగా, నిష్పాక్షపాతంగా కంగా వ్యవహరించాల్సిన పోలీసులు. ఎన్నికల నియమావళి అమలుకు రాబోతున్న సమయంలో ధర్మపురి లో మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి స్నేహ లత అధ్వర్యంలో కార్యక్రమాలు చేయడాన్ని తప్పుబట్టారు. రాజకీయాలను ప్రభావితం చేసే రాజకీయ అనుబంధ సంస్థ ఎల్ ఎం కొప్పుల ఆర్గనైజేషన్ తో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం ఆశ్చర్యకరమన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించడంలో పోలీసులు స్వతంత్రంగా నిర్వహించాలన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత కు ఉద్యోగాల కల్పనను అభినందిస్తామన్నారు.

ప్రభుత్వ అధికార యంత్రాంగం పక్షపాత ధోరణి తో వ్యవహరిస్తే అదుపు చేయాల్సిన జిల్లా స్థాయి అధికారి పై ఉంటుందన్నారు. జిల్లా స్థాయి అధికారెడ్డి నియమాలను ఉల్లంఘించి, కింది స్థాయి అధికారులకు ఏవిధమైన సంకేతాలు ఇవ్వాలనుంకుంటున్నారని ప్రశ్నించారు. తాము ఏది మాట్లాడిన లిఖిత పూర్వకంగా ఆధారాలతో మాట్లాడుతామన్నారు. త్వరలో మరో ఎపిసోడ్ విడుదల చేస్తామన్నారు.

నియమాలు ఉల్లంఘనలపై ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ లో ప్రత్యేక విభాగం 24 గంటలు పని చేస్తోందన్నారు. ఉద్యోగులు నియమ నిబంధనలకు అనుగుణంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అడ్లూరీ లక్ష్మణ్ కుమారు,పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, బండ శంకర్, గాజంగి నందయ్య, కల్లేపల్లి దుర్గయ్య, గాజుల రాజేందర్, మన్సూర్, నేహాల్, చందా రాధాకిషన్, దరా రమేష్ బాబు, కాటిపెల్లి శ్రీనివాస్ రెడ్డి, బొల్లి శేఖర్, రఘువీర్ గౌడ్ మామిడిపల్లి మహిపాల్, బిరం రాజేష్, పాల్గొన్నారు.

# బిజెపి నాయకులను ఎక్కడికక్కడ ముందస్తు అరెస్ట్

**జయభేరి, ఘట్కేసర్ :**

పేద ప్రజలకు న్యాయం చేయాలని చూస్తే అరెస్టులా అధికార దుర్వినియోగం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ ఔషపూర్ గ్రామంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాష్ట్ర స్థానిక సంస్థల అధ్యక్షులు రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి గారిని ముందస్తు అరెస్టు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర పేద ప్రజల ఇండ్ల నిర్మించాలని ఉద్దేశంతో రెండు లక్షల 65 వేల ఇండ్లకు గాను నిధులు ఇవ్వడం జరిగిందని ఇళ్లను ఇస్తే చేను ప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి ఎక్కడ పేరు వస్తుందో అని కల్వకుంట్ల కుటుంబ దుర్మార్గపు ఆలోచనతోనే ముందస్తు అరెస్టులు జరుగుతాయి రాష్ట్రంలో పేద ప్రజలు 18 లక్షలకు పైగా డబల్ బెడ్ రూమ్ కొరకు దరఖాస్తు చేసుకున్నారని మా మేడ్చల్ జిల్లాలో కూడా 80 వేలకు పైగా దరఖాస్తు చేసుకున్నారని కేంద్రం నిధులు ఇచ్చిన కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకుండా నిర్మాణం పూర్తయి మూడు సంవత్సరాలు కావస్తున్న పేద ప్రజలను మోసం చేసుకుంటూ ఓట్ల బ్యాంకు రాజకీయం చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని, కెసిఆర్ కుటుంబాన్ని, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని దాని కోసం గులాబీ సర్కారును మేలుకొలుపుదామని బాటసింగారం ప్రాంతంలో ఉన్న డబుల్ బెడ్ రూములను పర్యటన నేపథ్యంలో తెల్లవారుజామున 4 గంటల నుంచి పోలీసులు వచ్చి బిజెపి నాయకులను ఇలా ముందస్తు హౌజ్ అరెస్టు చేయడంనీ ఖండించారు. తెలంగాణ రాష్ట్రంలో రాచరిక పాలన నడుస్తుందని నిజమైన అర్హులైన పేద ప్రజలకు, లబ్ధిదారులకు బెడ్ రూమ్ కేటాయించాలని అసంపూర్తిగా నిర్మాణ దశలో ఉన్న వాటిని వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర సర్కారుకు గుర్తు చేయడానికి మాత్రమే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాటసింగారం కు వస్తుంటే బిజెపి నాయకులు ఏదో దర్నాలు, రాస్తారోకో చేస్తారనట్టు,ప్రజల పక్షాన బిజెపి పార్టీ అధికార బిఆర్ఎస్ పార్టీని ప్రశ్నిస్తే ఇలా తెల్లవారుజామున పోలీసులతో అక్రమంగా ముందస్తు అరెస్ట్ చేయడం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంకుషాపూర్ ఎంపీటీసీ శోభా దామోదర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు ప్రవీణ్ రావ్, జనరల్ సెక్రటరీలు, శ్రీశైలం, ప్రభంజన్ గౌడ్, బిజెపి నాయకులు,కార్యకర్తలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల కమిటీ.. 29 మంది కీలక నేతలకు చోటు.

**జయభేరి, హైదరాబాద్:**

తెలంగాణలో రాబోయే శాసనసభ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ సన్నద్ధమవుతోంది. ఈ ఏడాది డిసెంబరులో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిటీని ఏఐసీసీ ప్రకటించింది. రేవంత్‌రెడ్డి ఛైర్మన్‌గా వ్యవహరించనున్న 2023 రాష్ట్ర ఎన్నికల కమిటీలో 26 మంది సభ్యులు, మరో ముగ్గురు ఎక్స్‌అఫిషియో సభ్యులను అధిష్ఠానం నియమించింది. మొత్తం 29మంది కీలక నేతలకు ఈ కమిటీలో చోటు లభించింది. వీరిలో ఎన్నికల కమిటీ సభ్యులుగా రేవంత్‌రెడ్డితో పాటు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎంపీలు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు జగ్గారెడ్డి, డి.శ్రీధర్‌బాబు, పొదెం వీరయ్య, సీతక్క, బొమ్మ ముఖేష్‌గౌడ్, గీతారెడ్డి, అజహరుద్దీన్, అంజన్‌కుమార్ యాదవ్, జానారెడ్డి, పొన్నాల లక్ష్మయ్య, దామోదర రాజనర్సింహ, మధుయాష్కీ గౌడ్, చల్లా వంశీచంద్‌రెడ్డి, సంపత్‌కుమార్, రేణుకా చౌదరి, బాలరాం నాయక్, మహ్మద్ అలీ షబ్బీర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రేంసాగర్ రావు, సునితా రావు ముదిరాజ్ సభ్యులుగా ఉన్నారు. పీసీసీ ఎన్నికల కమిటీలో ఎక్స్‌అఫిషియో సభ్యులుగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు ఉన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆదేశాల మేరకు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎంపీ కేసీ వేణుగోపాల్ ఈమేరకు ఉత్తర్వులు జారీ చేశారు..



బోడుప్పల్ నగర పాలక సంస్థ నూతన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ బాలమురళి మేయర్ సామల బుచ్చిరెడ్డి మర్యాదపూర్వకంగా కలసి వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల తీర్మానం చేసిన పనులను టెండర్ పూర్తి చేసి త్వరగా అయ్యేలా చూడాలని కొత్త డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, కొత్త శ్రీవిద్య చక్రపాణి గౌడ్ గారు,బింగి జంగయ్య యాదవ్,కో అప్షన్ సభ్యులు రంగ బ్రమ్మన్న మరియు సీనియర్ నాయకులు కాటేపల్లి రామచంద్ర రెడ్డి, మోదుగు శేఖర్ రెడ్డి, మోదుగు మోహన్ రెడ్డి, గుర్రాల వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.
- జయభేరి, మేడిపల్లి

# బస్సు ఎక్కడుందో ప్రయాణికులకు తెలిసేలా ఆర్టిసి నిర్ణయం

### నగర ప్రయాణికులకు అందుబాటులోకి ప్రత్యేక యాప్




**జయభేరి, హైదరాబాద్ :**

నగరంలోని బస్సు ప్రయాణికులకు మరిన్ని మెరుగైన సేవలు అందుబాటులోకి తీసుకురావడంపై ఆర్టీసీ యాజమాన్యం దృష్టి సారించింది. ప్రైవేటు రవాణా నుంచి పబ్లిక్ రవాణా విధానంలోనే మెరుగైన సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి బస్సు ప్రయాణికులకు తెలిసేలా యాజమాన్యం నిర్ణయం తీసుకుంటుంది. అందులో భాగంగా నగర ప్రయాణికుల కోసం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. నగరంలో ఏ మార్గంలో ఏ బస్సు ఎక్కడా ఉన్నది? ఏ ప్రాంతంలో ఉన్నది? ఎన్ని గంటలకు తాము వేచి ఉన్న బస్‌స్టాప్‌నకు బస్ చేరుకుంటుంది? ఈ మార్గంలో ఎన్ని బస్సు సర్వీసులు ఉన్నాయి? అనే సమగ్ర సమాచారం తెలుసుకోవడానికి యాప్‌ను ఆర్టీసీ అధికారులు రూపొందించారు.

ఈ యాప్‌ను ప్రారంభించిన కొద్ది రోజుల్లోనే ప్రయాణికుల నుంచి మంచి స్పందన వస్తుండటంతో అన్ని బస్సుల్లోనూ వర్తింపజేయాలన్న ఆలోచనలో ఉన్నతాధికారులు ఉన్నారు. గూగుల్ ప్లేస్టోర్ నుంచి టీఎస్‌ఆర్టీసీ బస్ ట్రాకింగ్ సిస్టం పేరుతో ఉన్న యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునే సౌకర్యం ఉన్నది. అయితే అవసరమైన వివరాలు టైప్ చేస్తే బస్సులు, బస్టాండ్లు, సర్వీసులకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుస్తాయన్నారు.

ఈ యాప్ ద్వారా సిటీ బస్సుల లైవ్ లొకేషన్ తెలుస్తుందన్నారు. జీపీఎస్ విధానంలో బస్సులు ట్రాక్ చేసే అవకాశం ఉంటుంది.ప్రస్తుతం నగరంలో 800 మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ట్రాకింగ్ విధానాన్ని సమర్థవంతంగా అమలు పరుస్తుండగా.. ప్రయాణికులు ఈ సర్వీసులను వినియోగించుకుంటున్నారు. దీంతో బస్సు కోసం ఎంతసేపు బస్టాండ్‌లో ఎదురు చూడాలనే దానిపై ప్రయాణికులు ప్రిపేర్ అవుతున్నారు. ఈ సేవలను ప్రస్తుతం నగరంలో మెట్రో ఎక్స్‌ప్రెస్‌లో మాత్రమే అందుబాటులోకి తెచ్చామని, వీలైనంత త్వరలోనే నగరంలో అన్ని ఆర్డినరీ బస్సుల్లోనూ అమలు చేయడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఈ నిర్ణయంతో 800 మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులతోపాటు నగరంలో ప్రస్తుతం నడుస్తున్న 1600 ఆర్డినరీ బస్ సర్వీసుల్లో కలిపి మొత్తం 2,400 బస్సులను ట్రాక్ చేయడానికి టీఎస్ ఆర్టీసీ యాప్ సహాయం చేస్తుందని ఆర్టీసీ అధికారులు అభిప్రాయపడ్డారు.



## అత్యవసర పరిస్థితిలో మాత్రమే బయటికి రావాలి

**జయభేరి, ఘట్ కేసర్ :**

రాష్ట్రం గత ముదు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఘట్కేసర్ మున్సిపాలిటీలోని డ్రైనేజీలు అన్ని నిండి పోయినవి, కావున ప్రతి ఒక్కరు విద్యుత్ తీగలకు,దూరంగా వెళ్లాలని,వరద నీరు పోవడానికి మెయిన్ వాల్ తెరిచి ఉన్న వాటిని గమనించాలని, అత్యవసర పరిస్థితిలో మాత్రమే బయటికి రావాలని ఘట్కేసర్ మున్సిపల్ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ప్రజానీకాన్ని కోరారు.ముఖ్యంగా చిన్నారుల పట్ల జాగ్రత్త వహిస్తూ వారిని బైటికి పంపడం లాంటివి చేయకూడదని,మరో 2 రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిచేసినందున, లోతట్టు ప్రాంతాల వారు అలర్ట్ గా ఉండాలని,విద్యుత్, పిడుగుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు . వైర్లను తాకవద్దు అని , చెట్ల కింద ఉండవద్దని,పురాతన భవనాల్లో ఉండవద్దని. రోడ్డు ప్రయాణాలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. నెమ్మదిగా వెళ్లాలి. చెరువులు, కాల్వలు దాటవద్దు. తడిసిన స్విచ్ లు వేయవద్దు. ముఖ్యంగా కరెంట్ షాక్, పిడుగులు, ప్రయాణాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఛైర్పర్సన్ అన్నారు.ఈ సందర్భంగా అత్యవసర పరిస్థితిలో మున్సిపల్ ప్రజలు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ లు తెలియజేశారు. మున్సిపల్ శానిటేషన్ ఇంచార్జి రాజేష్: 9505443353, ఘట్కేసర్, ధర్మేంధర్: 9393595938, బాలాజీ నగర్, రాములు 9553480826, కొండాపూర్, బర్ల కృష్ణ : 7729005033, NFC నగర్,యాదయ్య: 8019660211. అత్యవసర పరిస్థితిలో వీరికి కాల్ చేయాలని తెలిపారు.




# భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్ లో కంట్రోల్ రూం

## -కలెక్టర్ అమోయ్ కుమార్

**జయభేరి, మేడ్చల్:**

రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మేడ్చల్ జిల్లాలోని అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అన్నారు. భారీ వర్షాల కారణంగా రెడ్ అలర్ట్ ప్రకటించినందున జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు, చెరువులు, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అలాగే నీటి ప్రవాహం ఉన్న వంతెనలు, రోడ్ల వద్ద ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. జిల్లాలోని గ్రామస్థాయి అధికారులు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఏమైనా ఇబ్బంది కలిగినట్లయితే వెంటనే సంబంధిత మండల స్థాయి అధికారులకు, జిల్లా స్థాయి అధికారులకు తెలియచేయాలని కూలిపోయే ఇళ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. వర్షాల వల్ల ప్రజలకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని కంట్రోల్ రూమ్ 9492409781కు సంప్రదించాలని కలెక్టర్ అమోయ్ కుమార్ వివరించారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా స్థాయి అధికారులు, ఆర్డీవోలు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రజా ప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలని.. ప్రజలు తమకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ కు సమాచారం అందించాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని ప్రజలు తెలిపిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులకు తెలియచేసి వాటిని పరిష్కరిస్తారని ఈ విషయంలో అధికారులు ఏమాత్రం నిర్లక్ష్యం చేయరాదని ప్రజల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రజల సమస్యలు పరిష్కరించేలా చూడాలని అధికారులకు తెలిపారు.




# భారీ వర్షాలు వచ్చినా ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలి

**జయభేరి, ఉప్పల్ :**

చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ భారీ వర్షాల నేపథ్యంలో డివిజన్లోని లోతట్టు ప్రాంతాలైనటువంటి కాలనీలో బస్తీలు అధికారులతో కలిసి పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ... రానున్న రెండు మూడు రోజుల పాటు నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నదని అన్ని శాఖతో సమన్వయం చేసుకోవాలని జిహెచ్ఎంసి అధికారులకు సూచించారు. ముఖ్యంగా జలమండలి విద్యుత్, జిహెచ్ఎంసి అధికారులు నిరంతరం సమన్వయం చేసుకోవాలని, ఇప్పటికే జిహెచ్ఎంసి వర్షాకాలం ప్రణాళికలో భాగంగా భారీ వర్షాలను సైతం ఎదుర్కొనేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకుని సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాలైనటువంటి బీరప్ప గడ్డ మల్లికార్జున నగర్, చిల్కానగర్ బొడ్రాయి, కుమ్మరి కుంట లాంటి ప్రాంతాలను అధికారులతో పర్యటనలో భాగంగా సందర్శించి వాటర్ లోగ్గింగ్ పాయింట్లను గుర్తించి అక్కడ మొసూన్ మరియు డీసెల్టింగ్ సిబ్బందిని అప్రమత్తంగా ఉండి వెంట వెంటనే నీటి నిల్వలు ఉండకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగింది. పారిశుద్ధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పారిశుద్ధ్య విషయంలో ప్రత్యేక దృష్టిసారించాలని DE చందనకు ప్రత్యేకంగా కోరడం జరిగింది. కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం DE నిఖిల్ రెడ్డి, AE రాజకుమార్, శానిటేషన్ DE చందన, జలమండలి ఏఈ ఆసిఫ్ అలీ, మొన్సూన్ సిబ్బంది, డీసెల్టింగ్ సిబ్బంది, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, సదానంద చారి, రామానుజన్, ఫోటో బాలు, రవీందర్ గౌడ్, రమేష్, బాలేందర్,శైనాజ్,ఇస్మాయిల్,శ్యామ్, బాలు మొదలగు వారు పాల్గొన్నారు.



## డిప్యూటీ కమిషనర్ స్వాగతం.. డిప్యూటీ కమిషనర్ వీడ్కోలు

**జయభేరి, ఉప్పల్ :**

చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మరియు డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ అరుణ కుమారి గారు నూతనంగా సరూర్నగర్ డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మరియు నూతనంగా ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టనున్న బి శ్రీనివాస్ గారికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ గా మూడు సంవత్సరాలు వారి సేవలు మరువలేనివని, డివిజన్ అభివృద్ధి కొరకై వారు ఇచ్చిన సహాయ సహకారాలను ఎన్నడూ మర్చిపోలేనివని వారు అన్నారు. కార్యక్రమంలో బి ర్ స్ పార్టీ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఏదుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, బాణాల నారాయణరెడ్డి రామానుజన్ బాలేందర్, రమేష్,సదానందం చారి, శైనాజ్, ఇస్మాయిల్ శ్యామ్ బాలు, మొదలగు వారు పాల్గొన్నారు.

jayabheridaily.com
ప్రభాత
జయభేరి



## ఏడుపాయల ఆలయం మూసివేత

**జయభేరి, సంగారెడ్డి :**

భారీ వర్షాల కారణంగా ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఏడుపాయల వనదుర్గ మ్మ ఆలయం గురువారంనాడు మూసివేశారు. రెండు రోజులుగా భారీ వర్షాల కారణంగా మంజీరా నదికి వరద పోటెత్తింది. 10 వేల క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తుంది. ఆలయం ముందుగా ఈ నీరు వెళ్తుంది. దీంతో ఆలయానికి వెళ్లడానికి ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో దేవాలయాన్ని మూసివేశారు. వరద ఉధృతి తగ్గిన తర్వాత ఆలయాన్ని తిరిగి తెరవనున్నారు.

## శివారు నార్సింగీ లో కార్ రేసింగ్

**జయభేరి, రంగారెడ్డి :**

బ్రాండెడ్ కార్ల తో రేసింగ్ కు పాల్పడుతూ రేసర్స్ స్థానికులను భయభ్రాంతులను గురి చేస్తున్నారు. రూయ్ రూయ్ అంటూ మితిమీరిన వేగంతో కార్లు దూసుకుపోతు న్నాయి. దాంతో స్థానికులు 100 ఫోన్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేసారు. హుటా హుటిన రేసింగ్ స్పాట్ కు చేరుకున్న నార్సింగీ పోలీసులు, రేసింగ్ కు పాల్పడుతున్న వారిని అడ్డగించి కార్లను సీజ్ చేసారు. వాటిని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఆరుమందిని అదుపులోకి తీసుకు న్నారు. నార్సింగీ పోలీసులు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పట్టుబడ్డ వారంతా బడా బాబుల పిల్లలుగా గుర్తించారు.



## జగిత్యాల ఆర్డీవో గా కే. నరసింహ మూర్తి బాధ్యతలు స్వీకరణ

**జయభేరి, జగిత్యాల :**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలలో భాగంగా జగిత్యాల రెవెన్యూ అధికారి గా కే. నరసింహ మూర్తి గురువారం రోజున విధులలో చేరుకున్నారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ లను మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే లను ఆయన అందించారు. గతంలో ఆయన నారాయణ ఖేడ్ ఆర్డీవో గా భాధ్యతలు నిర్వహించి బదిలీ పై జగిత్యాల ఆర్డీవో గా బాధ్యతలు తీసుకున్నారు. ఈ కార్యక్ర మంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగార్జున, వివిధ విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులవృత్తుల లబ్ధిదారులకు రూ.లక్ష చెక్కులు

**జయభేరి, నిర్మల్ :**

ఉమ్మడి ప్రభుత్వాల పాలనలో నిరాదరణకు గురైన కుల వృత్తులకు సీయం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం జీవం పోస్తున్నదని,. కుల వృత్తులనే నమ్ముకు ని జీవిస్తున్న వారు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు రూ. లక్ష సాయం అందించి అండగా నిలుస్తుందని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి ఇం ద్రకరణ్ రెడ్డి అన్నారు. వారు ఆర్థికంగా ఎదిగేందుకు పలు పథకాలను అమలు చేస్తు న్నామని తెలిపారు. గురువారం సమీకృత జిల్లా సముదాయ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో కులవృత్తుల వారికి లక్ష రూపాయల చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి హాజరై 50 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకర ణ్ రెడ్డి మాట్లాడుతూ... జిల్లాలో మొదటి విడతగా నియోజకవర్గానికి 50 మందికి చొప్పున రూ.1,00,000 ల చెక్కులను పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా 14,521 నమోదు చేసుకున్నారని, వారిలో 11,746 లబ్ధిదారులను ఎంపిక చేసిన ట్లు వెల్లడించారు. జిల్లాల్లో ఉన్న విశ్వబ్రాహ్మణ, నాయీబ్రాహ్మణ, రజక, కుమ్మరి, కమ్మరి, కంసాలి, మేదరి వంటి వేలాది కుటుంబాలకు లబ్ధి చేకూరనున్నదని, ప్రతీ లబ్ధిదారుడికి సహాయం అందేవరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు.



## భారీ వర్షా లకు కొట్టుకుపోయిన జనగామ – సిద్దిపేట జాతీయ రహదారి

**జయభేరి, జనగామ :**

రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు తెలంగాణ తడిసిముద్దయింది. చెరువులు, ప్రాజెక్ట్‌లు నిడుకుండలా మారాయి. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాగా, జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు సోలమైల్ వద్ద జనగామ - సిద్దిపేట జాతీయ రహదారి కొట్టుకుపోయింది.దీంతో జనగామ నుంచి సిద్దిపేట వెళ్లే ప్రయాణికులు బచ్చన్నపేట, కొడవటూరు వయా బండానాగారం, సలాకపురం మీదుగా ప్రయాణం సాగిస్తున్నారు. మరోవైపు అల్ప పీడన ప్రభావంతో మరో నాలుగు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని అధికారులు సూచించారు.

# ఆరోగ్య శ్రీ పై కేసిఆర్ సవతి ప్రేమ

## కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్

**జయభేరి, మెట్ పల్లి :**

ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోగ్య శ్రీ పథకం పై సవతి ప్రేమ చూపెడుతున్నాడని కాంగ్రెస్ పార్టీ మెట్ పల్లి పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దిన్ పాషా అన్నారు.గురువారం టీపీసీసీ డెలిగెట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసం లో ఆయన విలేకరులతో మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైఎస్ రాజశేఖర్ రెడ్డి తెచ్చిన పథకాలు అద్భుతమని..వాటి అమలులో పిచ్చి భేషజాలు లేవని..అసెంబ్లీ వేదికగా గొప్పలు చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇన్నాళ్లు చెప్పిందొకటి .చేసిందొ కటి. పైకి కపట ప్రేమను నటిస్తూ లోపల కాలకూట విషాన్ని చిమ్మిండు. సంజీవనిలా పనికొచ్చే రాజీవ్ ఆరో గ్యశ్రీని కోమాలో పెట్టి అనారోగ్యశ్రీగా మార్చి పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని దూరం చేశాడని ఏటికేటా బిల్లులు చెల్లించక రాజీవ్ ఆరోగ్యశ్రీ పేరు చెప్తేనే కేసులు పట్ట కుండా చేశాడని కంటికి పంటికి జబ్బు చేస్తే ఢిల్లీకి,కా ర్పొరేట్ దవాఖానకు పరుగులు పెట్టే కేసీఆర్. పేదోడికి దక్కాల్సిన కార్పొరేట్ వైద్యాన్ని చంపి వేసాడు.ఉచిత వైద్యం అందిచాల్సిన సర్కారీ దవాఖానలకే పథకాన్ని పరిమితం చేసి. తొమ్మిదేండ్లుగా రాజీవ్ ఆరోగ్యశ్రీని అమలు చేయకుండా లక్షల మంది ప్రాణాలు తీసిన పాపం కెసిఆర్ ది అని. కరోనాలాంటి విపత్కర పరి స్థితిలోనూ బకాయిలు చెల్లించకుండా వేలాది మంది పేదల చావులకు ప్రత్యక్ష కారకుడయ్యాడన్నరు. ఇన్నాళ్లు ఆరోగ్య శ్రీ పథకంపై సవతి తల్లి ప్రేమ చూపిన ముఖ్యమంత్రి కి ఉన్నట్లుండి ప్రేమ పుట్టుకొచ్చిందని. ఆరోగ్యశ్రీ ఇయ్యకుంటే ఎన్నికల్లో ప్రజలు తన్ని తరుము తరని అర్థమైందని. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తె ఆరోగ్యశ్రీకి 5 లక్షల ప్రీమియం చెల్లిస్తామని అనడంతో కెసిఆర్ 2 లక్షల నుంచి ప్రీమియాన్ని రూ.5 లక్షలకు



పెంచిండు పని చేయని పథకానికి అంకెల్లో ప్రీమియం పెంచి ఏదో ఉద్ధరించినట్లు ఇప్పుడు బిల్డప్పులు ఇస్తు న్నడని.ఎన్నికల జిమ్మిక్కులు, నక్క తెలివితేటలు ఇప్పటికైనా పక్కన పెట్టీ. ప్రజల ప్రాణాలతో నీచ రా జకీయాలు చేయడం ఆపి తక్షణం ఆరోగ్యశ్రీని అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో అమలు చేయాలని. ఆసుప త్రులకు పెండింగ్ బకాయిలు 800 కోట్లు చెల్లించి. ఇచ్చిన మాట ప్రకారమైనా 5 లక్షల ప్రీమియాన్ని ఆపకుండా అమలు చేయాలని డిమాండ్ చేశాడు.ఈ కార్యక్రమంలో ముద్దం ప్రశాంత్, కోరే రాజకుమార్, నీరేటి రాజు,బండమిది గంగాధర్,రవి కిషోర్,ఎండి. అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మరో నాలుగు రోజుల పాటు అతి భారీ వర్షా లు

**జయభేరి, ములుగు :**

రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. అల్పపీడన ప్రభావంతో మరో నాలుగు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిస్తాయని వాతావరణ శాఖ హెచ్చ రించింది. గత రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నా యి. చెరువులు, కుంటాలు అలుగు పోస్తున్నాయి. పలుచోట్ల రోడ్లు తెగిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కాగా, గోదావరి నది వరదల కారణంగా హైదరాబాద్ నుంచి ములుగు జిల్లా మీదుగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం భూపాలపట్నం కు వెళ్లే 163 జాతీయ రహదారి పై టేకులగూడెం గ్రామశివారులో రహదారి పైకి గోదావరి వరద చేరడంతో రెండు రాష్ట్రాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వరద తగ్గేంత వరకు ప్రత్యా మ్నాయ మార్గాల్లో వెళ్లాలని అధికారులు సూచించారు.



## చట్ట వ్యతిరేక కార్యకలాపాలు.. అక్రమ వ్యాపారాలు పై నిఘా ఉంచాలి

### నేరాలను నియంత్రించేందుకు, పరిశోధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలి.. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రశంస ప్రోత్సాహకాలు.. హాఫ్ ఇయర్లీ క్రైమ్ మీటింగ్ సమావేశంలో జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్

**జయభేరి, జగిత్యాల :**

నేరాలను నియంత్రించేందుకు, పరిశోధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని జగిత్యాల జిల్లా ఎప్పీ ఎగ్గడి భాస్కర్ ఆన్నారు.. గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో ఈ సంవత్సరం గడిచిన 6 నెలలో అన్ని పోలీస్ స్టేషన్లు మరియు ఇతర కార్యాలయాల పనితీరుపై, నమోదైన కేసుల పై సమీక్ష సమా వేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గడిచిన ఆరు నెలల్లో పోలీస్ స్టేషన్ యొక్క పనితీరును, కేసుల చెదనలో సాధించిన పురోగతిని అంచనా వేసుకుంటూ రానున్న ఆరు నెలల్లో మరింత దృఢ నిశ్చయతో పనిచేయాలని అధికారులకు సూచించారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకో వాలన్నారు. డిఎస్పి లు, సి.ఐ లు తమ పరిధిలో ఉండే పోలీస్ స్టేషన్ లలో నమోదైన వివిధ రకాల కేసులు యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సంబంధిత ఎస్.ఐ లకు కేసుల దర్యాప్తు కు సంభందించి సూచనలు ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యా దుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్య లను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే దిశగా కృషి చేసి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధా



నాలతో విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్స్టేషన్లో సిబ్బందికి ఎప్పటికప్పుడు ఎస్. హెచ్. ఓ లు సరైన సూచనలను ఇస్తూ వారికి కేసుల చెదనలో పై సరైన అవగాహన చేస్తూ ఏం చేయాలో క్లుప్తంగా తెలిసేలా చూడాల న్నారు. ముఖ్యంగా మహిళల భద్రతే లక్ష్యంగా చేయాలని మహిళలు చిన్నపిల్లల పట్ల అసభ్యం గా ప్రవర్తించిన ,ఎలాంటి దాడులకు పాల్పడిన వారిపై చట్టపరం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, అక్రమ వ్యాపారాలు పై నిఘా ఉంచాలి. జిల్లాల, రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు. అక్రమ కార్యకలాపాలు అయిన మట్కా, ఇసుక అక్రమ రవాణా, పేకాట,గుడుంబా,పీడీఎస్ రైస్, వాటి పై నిఘా ఉంచి దాడులు నిర్వహించి అరెస్ట్ చేయాలని సూచించారు.

నేర స్వభావం కలిగిన వ్యక్తులను గుర్తించి బైండోవర్ చేయాలి. గత ఎన్నికల సమయంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కింద కేసులు నమోదు అయన వ్యక్తులు, భూతగాదాల విషయం లో, పాత కక్షలు మనసులో పెట్టుకుని నేరాలు చేసే వారిని మరియు నేర స్వభావం కలిగిన వ్యక్తుల ను పోలీస్ స్టేషన్ ల వారిగా గుర్తించి బైండోవర్ చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని అన్నారు. ఈ సమావేశంలో డిఎస్పీలు వెంకట స్వామి, రవీంద్ర రెడ్డి రాజశే ఖర రాజు, సి.ఐలు, ఎస్సైలు ఐటి కోర్ ,డిసిఆర్బీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పై అవగాహన

### జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా



**జయభేరి, జగిత్యాల :**

వచ్చే ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగం పై ఓటర్లకు అవ గాహన కార్యక్రమాలను జిల్లా లోని అన్ని నియోజక వర్గాలలో నిర్వహిస్తు న్నామని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. ఓటింగ్ యంత్రాల ద్వారా ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునే విధానం పై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక వాహనాల ద్వారా విస్తృత ప్రచార కార్యక్రమాలను గురువారం రోజున సమీకృత కలెక్టరేట్ లో జెండా ఊపి కలెక్టర్, అదనపు కలెక్టర్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతీ ఒక్క ఓటరు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించడానికి ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ప్రత్యేక వాహనాల ద్వారా జిల్లాలోని నియోజక వర్గాల పరిధిలోని ఓటర్లకు ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించనున్న మని, అందులో భాగంగా ఈ రోజు నుండి ఎన్నికల షెడ్యుల్ వెలువడే వరకు విస్తృ త ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగార్జున, డీపీఆర్వో ఎన్.భీమ్ కుమార్, అదనపు పి. డి. నరేష్, కలెక్టరేట్ పర్యవేక్షకులు, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## ఎంపీ వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలంటూ లోక్ సభ స్పీకర్కు లేఖ

**జయభేరి, న్యూఢిల్లీ :**

పార్లమెంట్ సెంట్రల్ హాల్లో విశాఖపట్నం ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ తనను చెప్పుకోలేని విధంగా దూషించారని, ఎంపీ వ్యాఖ్యలపై లోక్ సభ స్పీకర్కు లేఖ రాశానని నరసాపురం ఎంపీ రఘురామకృష్ణంరాజు తెలిపారు. గురువారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆ ఎంపీ తనపై చాలా అసభ్య పదజాలం వాడారన్నారు. తనను చంపేస్తానని కడప భాషలో మాట్లాడారన్నారు. గతంలో కూడా ఒక ఎంపీ తనను లేపేస్తానని అన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎంవీవీ సత్యనారా యణ కుటుంబాన్ని కిడ్నాప్ చేస్తే ప్రధాన మంత్రికి లేఖ రాశానని, ఎంపీ కుటుంబాన్ని కాపాడడానికి గతంలో కూడా తాను లేఖ రాశానని, దానిలో తప్పు ఏముంది.. లేఖ రాయడమే పాపంగా మారిందన్నారు. ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కూడా విశాఖలో వ్యాపారం చేయను అని అన్నారని, కేంద్ర హోంశాఖ నుంచి కూడా లేఖ వచ్చిందని రఘురామ పేర్కొన్నారు. లేఖ వచ్చిన తర్వాత కిడ్నాప్ అంశం తెరపైకి వస్తుందనే భయంతో ఇలా మాట్లాడి ఉంటారన్నారు. ఎంపీ ఎంవీవీకి చెప్పుకోలేని బాధ ఏదో ఉండి ఉంటుందని, ఈ మాటల వెనుక జగన్ కుట్ర ఉండి ఉంటుందని ఆయన అన్నారు. ఎంపీ సత్యనారాయణ అన్ని తిట్లు తిట్టిన తర్వాత మిథున్ రెడ్డి వచ్చి ఎంవీవీ పక్కకు తీసుకెళ్ళారని అన్నారు. తన పక్కన ఉన్న ఇతర రాష్ట్రాల ఎంపీలు సహితం ఆయన వ్యాఖ్యాలను ఖండించారన్నారు. ఎంవీవీ వ్యాఖ్యలతో తనకు ఎలాంటి ఇబ్బంది లేదని.. కానీ ఆయనకు ఏమైనా అయితే తన అకౌంట్లో ఖర్చు రాస్తారని రఘురామ కృష్ణంరాజు వ్యాఖ్యానించారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే జగనన్న సురక్ష కార్యక్రమం

**జయభేరి, నందికొట్కూర్ :**

నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 11వ సచివాలయం పరిధిలో మున్సిపల్ కమీషనర్ పి.కిషోర్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి సచివాలయ జె.సి.యస్ కన్వీనర్ అబూబక్కర్ కౌన్సిలర్ లు కొండ్రెడ్డి విజ యమ్మ చింతా లక్ష్మిదేవి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సేవలు, పథకాలు అందించడమే లక్ష్యంగా కొనసాగుతున్న జగనన్న సురక్ష కార్య క్రమం. అని తెలిపారు.ప్రభుత్వం తరపున వలంటీర్లు ఇంటికే వచ్చి ఏవైనా సమస్యలున్నాయా సర్టిఫికెట్లు కావాలా.. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా..అని తెలుసుకోవడం తొలిసారిగా చూస్తున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివా లయాల వారీగా వాలంటీర్లు, గృహసారథులు జగనన్న సురక్ష కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు, సేవలందిం చేందుకు జల్లెడ పడుతుండగా.. మరో పక్క క్యాంపుల ద్వారా అక్కడికక్కడే అవసరమైన సర్టిఫికెట్లను జారీ చేసే కార్యక్రమం ఉద్యమంగా కొనసాగుతోంది అన్నారు. ఈ కార్యక్రమం రికార్డు స్థాయిలో సమస్యలను పరిష్కరించి రికార్డు సృష్టిస్తోంది తెలిపారు.అర్హత ఉండీ కూడా ప్రభుత్వ పథకాలు అందని వారు ఎవరూ ఉండకూడదన్న మహోన్నత లక్ష్యంతో ఎవరూ కూడా ఇబ్బంది పడకుండా సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల ధృవీకరణ పత్రాలను ఎటువంటి యూజర్ చార్జీలు లేకుండా అక్కడికక్కడే ప్రజలకు అందిస్తోందన్నారు పేర్కొన్నారు.ప్రజలు రోజుల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగినా పనులు కాక ఇబ్బందులు పడే రోజులు పోయాయని, జగనన్న ప్రభుత్వంలో ఏ పని అయినా సులభంగా పూర్తవుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో. వార్డు ఇంచార్జ్ లు రజిని కుమార్ రెడ్డి, సప్లయర్ సత్యనారాయణ, వి.ఆర్ శ్రీను, ఆర్.ఐ శ్యామలా దేవి, ఎలక్షన్ డి.టి కిషోర్ మున్సిపల్ ఆర్.ఐ విక్రమ్ మున్సిపల్ సిబ్బంది సచివాలయ ఉద్యోగులు వాలంటీర్ లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రీల్ హీరోలు.. మరి రియల్...



**జయభేరి, హైదరాబాద్ :**

ప్రకాశం జిల్లాలో ఫ్లెక్సీలు... నెక్స్టట్ సీఎం ఎన్టీయారే అంటూ వాటి మీద రాతలు... నందమూరి ఇలాఖాలో వారసత్వ కలకలం.. నిజానికి ఇది కొత్తేమీ కాదు. జూనియర్ ఎన్టీయార్ పొలిటికల్ అరంగేట్రం అనేది ఎప్పటికప్పుడు తెలుగు రాజకీయాల్ని హీటెక్కించే ఎలిమెంటే. గతంలో తెలుగుదేశం తరపున ప్రచారం చేసి.. ప్రత్యక్ష రాజకీయాల్లోకి రాకపోయినా.. ప్రజాజీవితానికి బాగా చేరువయ్యారు తారక్. తర్వాత సినిమాలే నాకు ఫస్ట్ ప్రయారిటీ అంటూ సైడిచ్చుకున్నారు.హావభావాలు, ఫేస్ కటింగ్స్, డైలాగ్ డెలివరీ విషయంలో తాతను పోలినట్టుంటే ఎన్టీయార్.. నందమూరి వంశాంకురంగా పేరు తెచ్చుకున్నారు. తారక్ చరిష్మాను, పాపులారిటీని లెక్కలేసుకుని రాజకీయాల్లోకి రావాల్సిందే అంటూ వత్తిడి తెస్తూనే ఉన్నారు అభిమానులు. దాదాపు ఇదే ఏజ్ గ్రూప్‌తో ఉన్న కోలీవుడ్ స్టార్ హీరో విజయ్‌ది కూడా దాదాపుగా ఇదే సిట్యువేషన్. ఇళయ దళపతిగా యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఉన్న విజయ్... దాదాపు దశాబ్దకాలంగా పొలిటికల్ వార్తల్లో కనిపిస్తున్నారు. విజయ్ పేరు మీద ఆయన తండ్రి ఎస్ఏ చంద్రశేఖర్... పార్టీని ప్రకటించారు. అదంతా గతం. కానీ.. ఇటీవలే తన పొలిటికల్ ఆంబిషన్స్‌ని బైటపెట్టుకున్నారు విజయ్.ఫ్రెష్ ఓటర్లే టార్గెట్‌గా స్కెచ్చులేసుకుంటున్నారు విజయ్. డబ్బు తీసుకుని ఓటేసే ట్రెండ్‌ని మానెయ్యండి.. మన ట్రెండ్ మనం క్రియేట్ చేద్దాం అంటూ ఇటీవల ప్లస్‌టూ స్టూడెంట్స్‌ని ఉద్దేశించి స్టేట్‌మెంట్ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా మెరికల్లాంటి విద్యార్థుల్ని చేరదీసి.. వాళ్లకు రాజకీయ పాఠాలు నేర్పించాలన్నది విజయ్ ఆలోచన. ఈ మేరకు తన అభిమాన సంఘాల సమాఖ్య... విజయ్ మక్కళ్ ఇయక్కమ్‌ని అలర్ట్ చేశారు. రాష్ట్రంలోని 234 నియోజకవర్గాల్లోనూ సాయంత్రం బడులు ప్రారంభించాలని పిలుపునిచ్చారు. విజయ్ ప్రతిపాదిస్తున్న ఈవెనింగ్ ట్యూషన్స్ మీదే టోటల్ తమిళనాట చర్చ జరుగుతోందిప్పుడు.

ఇప్పటినుంచి గ్రౌండ్ వర్క్ చేస్తూ తమిళనాడులో 2026లో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నాటికి రాటుదేలాలన్న స్ట్రాటజీతో ముందుకెళ్తున్నారు ఇళయ దళపతి. ఎంత సీరియస్‌గా వర్కవుట్ చేసినా... తమకున్న కోట్లాదిమంది అభిమానుల మీద పూర్తిగా నమ్మకం పెట్టుకోలేని పరిస్థితి హీరోలది. ఇక్కడ మెగాస్టార్, అక్కడ సూపర్‌స్టార్.. ఇద్దరూ రాజకీయాలకో దండం పెట్టి బ్యాక్‌స్టెప్ తీసుకున్నవాళ్లే. 2009లో చిరంజీవి సొంత పార్టీ పెట్టి 18 శాతం ఓట్లు మాత్రమే సాధించి.. అధికార పగ్గాలు చేపట్టలేకపోయారు. తర్వాత పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసి.. కేంద్రమంత్రిగా పనిచేసి.. ఫైనల్‌గా రాజకీయ సన్యాసం ప్రకటించారు. రారమ్మని మళ్లీమళ్లీ పిలుపులొస్తున్నా.. నోవే అంటున్నారు. సినిమానే తన ప్రపంచం అంటూ తేల్చేశాకోలీవుడ్ సూపర్‌స్టార్ రజనీకాంత్ కూడా పొలిటికల్ డ్రీమ్స్‌ని పూర్తిగా పక్కకుపెట్టేశారు. జయలలిత, కరుణానిధి హయాం నడుస్తున్నప్పుడే రజనీ రాజకీయ ప్రవేశం గురించి జోరుగా వార్తలొచ్చేవి. పార్టీ పెట్టబోతున్నా అని ప్రకటించారు కూడా.

మోదీ, అమిత్‌షా తరచూ రజనీని కలుస్తూ.. ఆయన అభిమానుల్లో ఆశలు ఊరేలా చేశారు. కానీ.. అనారోగ్యం బాధపెడుతోంది రాజకీయాలు చేసే ఓపిక లేదు అంటూ షాకిచ్చేశారు. ఆవిధంగా క్లవర్ స్టార్స్ అనిపించుకున్నారు మెగాస్టార్ అండ్ సూపర్‌స్టార్తమకున్న పాపులారిటీని ఉపయోగించుకుని సొంత భావజాలంతో పబ్లిక్ లైఫ్‌కి దగ్గరయ్యే ప్రయత్నం మరికొందరిది. ఇదే మైండ్‌సెట్‌తో ఇప్పటికీ కుస్తీలు పడుతూనే ఉన్న హీరోలు పవన్‌కల్యాణ్ అండ్ కమల్‌హాసన్. ఓటమిని ఒప్పుకోకుండా పడిలేస్తూనే పోరాటం కొనసాగిస్తున్నారు. ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటాం అంటూ మళ్లీమళ్లీ పరీక్షకు నిలబడుతున్నారు.

వీళ్లిస్తున్న స్ఫూర్తితోనే కోలీవుడ్‌లో విజయ్, టాలీవుడ్‌లో తారక్ ముందడుగు వేస్తారా.. లేక టాప్ హీరోలుగా తమకున్న సినిమా లైఫ్‌ని మరికొన్నేళ్లు కంటిన్యూ చేస్తారా..? అప్పటిదాకా ఇలా ఫ్లెక్సీల మీదే కాలక్షేపం చేస్తారా?.. చూడాలి మరి.



# గిడ్డంగుల సంస్థ చైర్ పర్సన్ గా వేద రజని

**జయభేరి, హైదరాబాద్ :**

రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్పర్సన్గా వేద రజని పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి,ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి,ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.తరువాత తెలంగాణ స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన మఠం బిక్షపతి కి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం కేసీఆర్ ఎంతో నమ్మకంతో గొప్ప అవకాశం కల్పించారని, ప్రజలకు మంచి సేవలు అందించేలా పని చేయాలని మంత్రి ఆకాంక్షించారు.

# రైలు ప్రయాణికులకు 10 లక్షల ఇన్సూరెన్స్



**జయభేరి, ముంబై :**

రైలు ప్రయాణీకులకు రైల్వే శాఖ బిగ్ రిలీఫ్ ఇచ్చింది. ట్రైన్ జర్నీ చేసే ప్రతి వ్యక్తికి 10 లక్షల రూపాయల ట్రావెల్ ఇన్సూరెన్స్ ఆటోమేటిక్‌గా అప్లై అయ్యేలా టిక్కెట్ బుకింగ్‌లో మార్పు చేసింది.రైలు ప్రయాణం కోసం ఐఆర్సీటీసీ వెబ్‌సైట్‌లో టిక్కెట్ బుక్ చేసే సమయంలో, ట్రావెల్ ఇన్సూరెన్స్ ఆప్షన్ కూడా కనిపిస్తుంది. చాలా మంది దీనిని టిక్ చేయరు, లేదా మరిచిపోతుంటారు. వాస్తవానికి ఈ ఇన్సూరెన్స్ పాలసీ విలువ కేవలం 35 పైసలు. జర్నీలో ఏదైనా ప్రమాదం జరిగితే, ప్రయాణీకుడికి లేదా అతని కుటుంబానికి రూ. 10 లక్షల వరకు ఆర్థిక సాయం అందుతుంది. ఐఆర్సీటీసీ వెబ్‌సైట్ ద్వారా రోజుకు దాదాపు 15 లక్షల మంది టికెట్లు బుక్ చేసుకుంటున్నారు. ఈ వెబ్‌సైట్‌లో టిక్కెట్ బుక్ చేసే ప్రతి వ్యక్తి... వయస్సు, వర్గం, అనారోగ్యం వంటి ఏ కారణంతో సంబంధం లేకుండా యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ తీసుకోవడానికి ఎలిజిబుల్ అవుతారు. టిక్కెట్ బుక్ చేసే టైమ్‌లోనే ఇన్సూరెన్స్ ఆప్షన్‌తో ఒక బాక్స్ కనిపిస్తుంది. టిక్కెట్ బుక్ చేసే వ్యక్తి ఆ బాక్స్‌లో టిక్ చేస్తే చాలు, ఇన్సూరెన్స్ అప్లికబుల్ అవుతుంది. టిక్కెట్ బుక్ చేసుకునే తొందరలో కొందరు దీనిని గమనించడం లేదు.

గమనించిన వారిలో మరికొందరు నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారు. ఒడిశా రైలు ప్రమాదంలో మరణించిన వారిలో కొంతమంది ట్రావెల్ ఇన్సూరెన్స్ తీసుకోలేదు.దానివల్ల వాళ్ల కుటుంబానికి ఆర్థిక సాయం మిస్సయింది. ప్రయాణికులందరికీ ఇన్సూరెన్స్ బెనిఫిట్స్ అందాలనే ఉద్దేశంతో, ₹10 లక్షల ట్రావెల్ ఇన్సూరెన్స్ ఆటోమేటిక్‌గా అప్లై అయ్యేలా టికెట్ బుకింగ్ ప్రాసెస్‌లో చిన్న మార్పు చేసింది రైల్వే శాఖ. కేవలం 35 పైసలకే లభించే ఇన్సూరెన్స్ ఫెసిలిటీని డిఫాల్ట్ చేసింది. అంటే, ఇన్సూరెన్స్ మీద ఆటోమేటిక్‌గా టిక్ ఉంటుంది. ఇప్పుడు దీనిని ప్రయాణీకులు గమనించినా, గమనించకపోయినా.. అందరికీ ప్రమాద బీమా వర్తిస్తుంది. రైల్వే ట్రావెల్ ఇన్సూరెన్స్ ఉన్నప్పుడు, రైలు ప్రయాణ సమయంలో ప్రయాణీకుడికి ఏదైనా ప్రమాదం జరిగితే, జరిగిన నష్టాన్ని బట్టి బీమా మొత్తం అందుతుంది. రైలు ప్రమాదంలో ప్రయాణికుడు మరణిస్తే అతని కుటుంబానికి రూ. 10 లక్షలు అందుతుంది. ప్రయాణికుడు పూర్తి స్థాయి అంగవైకల్యానికి గురైతే బీమా కంపెనీ అతనికి 10 లక్షల రూపాయలు పరిహారంగా ఇస్తుంది. పాక్షిక అంగవైకల్యానికి రూ. 7.5 లక్షలు, గాయాలు అయితే రూ. 2 లక్షలను ఆసుపత్రి ఖర్చులుగా చెల్లిస్తుంది.

రైలు ప్రమాదం జరిగిన 4 నెలల లోపు క్లెయిమ్ చేసుకోవచ్చు. బీమా కంపెనీ కార్యాలయాన్ని వెళ్లి, అవసరమైన పత్రాలు సమర్పించి బీమా మొత్తాన్ని పొందవచ్చు.

ఇన్సూరెన్స్ రూల్స్ ప్రకారం, ట్రావెల్ ఇన్సూరెన్స్ తీసుకోవడానికి నామినీ వివరాలు తప్పనిసరిగా ఇవ్వాలి. బీమా పాలసీలో నామినీ పేరు ఉంటే ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేయడం ఈజీగా ఉంటుంది.

# డీసీపీపై డింపుల్ సెటైర్లు





**జయభేరి, హైదరాబాద్ :**

ఈసారి డింపుల్ మరో స్థాయిలో డీసీపీపై సెటైర్లు వేశారు. హైదరాబాదులో కురుస్తున్న భారీ వర్షానికి సిటీలో భారీగా ట్రాఫిక్ జాయిన్ అయిందని ట్రాఫిక్ జామున కంట్రోల్ చేయాల్సిన ట్రాఫిక్ డీసీపీలు ఎక్కడ ఉన్నారని ఆమె ట్విట్టర్లో మంత్రి కేటీఆర్ కు తెలంగాణ సీఎంవో కు ట్వీట్ చేశారు. 'వేర్ ఇస్ ట్రాఫిక్ డీసీసీ' అంటూ ఆమె చేసిన పోస్ట్ వైరల్ గా మారింది.టాలీవుడ్ హీరోయిన్ డింపుల్ హయత్ , డీసీసీ రాహుల్ హెగ్డేల మధ్య వివాదం ముగిసిందని అందరూ అనుకున్నారు .. కానీ వివాదం మరో టర్న్ తీసుకుంది. అపార్ట్మెంట్లో పార్కింగ్ కు సంబంధించి డింపుల్ హయత్ , డిసిపి రాహుల్ హెగ్డే మధ్య పెద్ద ఎత్తున వివాదం నడిచింది. ఒకరి పైన ఒకరు పోలీస్ స్టేషన్లో పైన ఫిర్యాదు వరకు వెళ్లారు. చివరకు కోర్టు మెట్లు కూడా ఎక్కారు. దీంతో ఇరువురి మధ్య ఉన్న వివాదం పబ్లిక్ అయిపోయింది . అలాగే అపార్ట్మెంట్లో ఉన్న సీసీ ఫుటేజ్ బయటకు రావడంతో ఇద్దరి మధ్య గొడవ ఏ స్థాయిలో జరిగిందో క్లియర్ గా అర్థమైపోయింది. డింపుల్ పైన కేసు నమోదు అయిన తర్వాత ఆమె స్పందించిన తీరు ఆమె చేసిన ఆరోపణల పైన డీసీపీ సైతం మాట్లాడారు. చివరకు ఈ వివాదం కోర్టుకెక్కి కొట్టు డీసీపీకి నోటీసులు ఇచ్చేంతవరకు వెళ్లింది. ఇదంతా అయిపోయిన ముచ్చట కానీ ఈసారి డింపుల్ మరో స్థాయిలో డీసీపీపై సెటైర్లు వేశారు. హైదరాబాదులో కురుస్తున్న భారీ వర్షానికి సిటీలో భారీగా ట్రాఫిక్ జాయిన్ అయిందని ట్రాఫిక్ జామున కంట్రోల్ చేయాల్సిన ట్రాఫిక్ డీసీపీలు ఎక్కడ ఉన్నారని ఆమె ట్విట్టర్లో మంత్రి కేటీఆర్ కు తెలంగాణ సీఎంవో కు ట్వీట్ చేశారు. 'వేర్ ఇస్ ట్రాఫిక్ డీసీసీ' అంటూ డింపుల్ షేర్ చేసిన పోస్ట్ వైరల్ గా మారింది .ఈ సందర్భంగా కేబుల్ బ్రిడ్జిపై నిలిచి ఉన్న వాహనాల ఫొటోలను ట్విట్టర్ లో షేర్ చేసిన డింపుల్ ' ఇంటికి చేరుకోవాలంటే గంటకు పైగా సమయం పడుతోంది. రోడ్ ల పై ఇంత ట్రాఫిక్ జామ్ అవుతుంటే ట్రాఫిక్ డీసీపీలు ఎటు పోయారు? ఏదైనా మెడికల్ ఎమర్జెన్సీ ఉంటే పరిస్థితి ఏంటి? ఇళ్లలో నుండి బయటకి రాగలమా ? మాకు పెట్రోల్ ఏమైనా ఫ్రీ గా వస్తుందా ?' అని రాసుకొచ్చారు. తన పోస్టుకు మంత్రి కేటీఆర్, తెలంగాణ సీఎంవోలను కూడా ట్యాగ్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## పోలీసు స్టేషన్ ముందు జనసేన ధర్నా

**జయభేరి, మచిలీపట్నం :**

మచిలీపట్నంలో ఓ మైనర్ బాలికను వేధిస్తున్న యువకుడిని పోలీసులు కాపాడే ప్రయత్నం చేస్తున్నారని జనసేన పార్టీ నాయకుడు కొరియర్ శ్రీను ఆరోపించారు. బాధిత మైనర్ బాలికతో మచిలీపట్నం పోలీస్ స్టేషన్ వద్ద నిరసనకు దిగారు. అరుణోదయ కాలనీకి చెందిన వైసీపీ నాయకురాలు అంజమ్మ మనువడు గత కొన్ని రోజులుగా అదే కాలనీకి చెందిన విద్యార్థినిని వేధిస్తున్నాడు. దీనిపై బాధిత విద్యార్థిని పోలీసులకు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు కేసు నమోదు చేయకుండా తాత్సారం చేస్తున్నారని మండిపడ్డారు. అధికార పార్టీ నేతల ఒత్తిళ్ల వల్లే నిందితుడిపై కేసు నమోదు చేయడం లేదని కొరియర్ శ్రీను ఆరోపించారు.

## ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి ఢిల్లీ ఆర్డినెన్స్ పిటిషన్

**జయభేరి, న్యూఢిల్లీ :**

ఢిల్లీలో పాలనాధికారాలపై కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్‌ను సవాల్ చేస్తూ ఢిల్లీ సర్కారు దాఖలు చేసిన పిటిషన్‌ను ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి సుప్రీంకోర్టు బదిలీ చేసింది. ఇంతకుముందుకు విచారణ జరిపిన రెండు రాజ్యాంగ బెంచ్‌లు పరిశీలించని న్యాయపరమైన అంశాలు ఈ పిటిషన్‌లో ఉన్నాయని కోర్టు పేర్కొన్నది. అందుకే దీనిని విస్తృత ధర్మాసనానికి బదిలీచేస్తున్నట్టు తెలిపింది.మే 19న కేంద్ర ప్రభుత్వం జీఎన్‌సీటీడీ ఆర్డినెన్స్‌ను జారీచేసింది. ఢిల్లీలో గ్రూప్ ఏ అధికారుల పోస్టింగ్, బదిలీలకు నేషనల్ క్యాపిటల్ సివిల్ సర్వీసెస్ అథారిటీ ఏర్పాటు చేయాలని అందులో ప్రతిపాదించింది. ఈ అథారిటీలో ఢిల్లీ ముఖ్యమంత్రితోపాటు మరో ఇద్దరు బ్యూరోక్రాట్లు సభ్యులుగా ఉంటారు. మెజారిటీ ప్రాతిపదికన అథారిటీలో నిర్ణయం తీసుకుంటారు. ఏదైనా వివాదం తలెత్తినట్లయితే ఎల్జీ తుది నిర్ణయం తీసుకుంటారు. అయితే ఈ ఆర్డినెన్స్ ఎన్నికైన ప్రభుత్వ అధికారాలకు కత్తెర వేసేలా ఉన్నదని ఢిల్లీ సర్కారు ఆరోపిస్తున్నది. ఆర్డినెన్స్ రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

## కలెక్టర్లు జడ్పీ భేటీలకు రావాల్సిందే

**జయభేరి, అమరావతి :**

మాజీ మంత్రి పేర్ని నాని గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసారు. తరువాత అయన మీడియాతో మాట్లాడారు. 2019 ఎన్నికల్లో జిల్లాల విభజన చేస్తామని జగన్ హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీల్లో భాగంగా విభజన చేశారు. అయితే అప్పటికే స్థానిక సంస్థల ఎన్నికలు అయిపోవడంతో జెడ్పీ సర్వ సభ్య సమావేశాలు ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన జరుగుతున్నాయి. రాష్ట్రానికి సీఎంకు సర్వాధికారం ఎలా ఉందో.. అలాగే జిల్లాల్లో కలెక్టర్లకి అలాగే సర్వాధికారాలు ఉన్నాయి. ఉమ్మడి కృష్ణా జిల్లా నుంచి రెండు నియోజకవర్గాలు ఏలూరు జిల్లాలో కలిపాయి. ఏలూరు జిల్లా నుంచి వ్యవసాయ జెడీఈ తప్ప హోదా ఉన్న అధికారులెవ్వరూ రాలేదు. ఏలూరు జిల్లా నుంచి చిన్న అధికారులనో.. గుమాస్తాలనో పంపారు. ఇలాగైతే ప్రజల సమస్యల పరిష్కారం అయ్యేది ఎలా..? ప్రజలు ఓట్లేయడం దేనికి..? వచ్చే సమావేశాలకు ఏలూరు కలెక్టర్ రాకుంటే సీఎం జగన్ వద్ద కూర్చొంటానన్న మాట నుంచి వెనక్కు వెళ్లడం లేదు. నేనేదో ప్రభుత్వాన్ని.. జగన్ను విమర్శించానని కొందరు అంటున్నారు. రాష్ట్ర పెద్దగా సీఎంగా ఉన్న జగనుకు కాకుండా ఇంకా ఎవరికి చెప్పుకుంటాం. ఇందులో నేనేం ప్రెస్టేజీకి పోవడం లేదు. ఆరు నెలల్లో రిటైర్డ్ అయ్యేవాడిని నాకేం ప్రెస్టేజ్ ఉంటుంది. అధికార పార్టీలో ఉన్నా వ్యవస్థల్లో లోపాలు సరిదిద్దే ప్రయత్నం చేస్తే తప్పా..? నిన్ననే ఏలూరు కలెక్టర్ ప్రసన్న వెంకటేషుతో మాట్లాడాను. వ్యవస్థలకు భంగం కలగకూడదనే నేను మాట్లాడానని ప్రసన్న వెంకటేషుకు చెప్పాను. జెడ్పీ సమావేశానికి హాజరు కావడం మాండేటరీ కాదు అని ఏలూరు కలెక్టరు అన్నారు. అదే కరెక్ట్ అయితే సరి చేయమని చెప్పడానికే సీఎస్సును కలిశాను. కలెక్టర్లు జెడ్పీ సమావేశాలకు రావాలని సీఎస్ స్పష్టం చేశారు. జెడ్పీ సమావేశాలకు హాజరు కావాల్సిందిగా అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలిస్తామని సీఎస్ చెప్పారు. అధికార పార్టీలో ఉంటే సమస్యలు ప్రస్తావించకూడదా.. ప్రతిపక్షం నిద్రపోతే ఏం చేయాలి..? సీఎం దగ్గరకు కాకుండా.. ఎవరి వద్దకెళ్లాలి..? చంద్రబాబు దగ్గరకో.. హు.. హ అనే వ్యక్తి దగ్గరకో వెళ్లాలా అని ప్రశ్నించారు. ..?

## 22న ప్రత్యేక లోక్ అదాలత్

**జయభేరి, మచిలీపట్నం :**

ఈనెల 22వ తేదీన ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలతో పాటు ఏలూరు జిల్లాలోని నూజివీడు, కైకలూరు కోర్టుల పరిధిలో ఈ ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మోటార్ యాక్సిడెంట్ కేసులు, భూ సేకరణ అంశాలలోని కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కనుక కక్షిదారులు తమ లాయర్లను సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ ఉండేలా చంద్రబాబు కార్యాచరణ



**జయభేరి, అమరావతి :**

పార్టీ ముఖ్యనేతలతో అధినేత చంద్రబాబు నాయుడు గురువారం సమావేశమయ్యారు. వచ్చే ఎన్నికలకు సన్నద్ధతపై దాదాపు మూడు గంటల పాటు సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలతో పాటు కార్యకర్తలు నేతలకు భవిష్యత్తుకు గ్యారంటీ ఉండేలా చంద్రబాబు కార్యాచరణ ప్రకటించారు. ప్రభుత్వపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను ఓటు రూపంలో మార్చుకునే మెకానిజం వ్యవస్థను నేతలకు అధినేత వివరించారు. బూత్ స్థాయి నుంచి ఇన్‌చార్జ్ వరకూ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకునేలా కార్యాచరణను ప్రకటించారు. ప్రతీ ఇన్‌చార్జ్ పనితీరుపై రెండేసి సర్వేలు నిర్వహిస్తూ ప్రతి నెలా నివేదిక ఇచ్చే ప్రక్రియకు చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ప్రతీ నియోజకవర్గంలో గత మూడు ఎన్నికల ఫలితాలు విశ్లేషించి తాజా పరిస్థితులకు తగ్గట్టుగా నేతలకు యాక్షన్ ప్లాన్‌ను కమిటీలు ఇవ్వనున్నాయి. ఇందుకోసం ప్రతీ నియోజకవర్గానికి బ్యాకాఫీస్ బృందంగా ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేశారు. బూత్ కమిటీలు, క్లస్టర్ ఇన్‌చార్జ్ యూనిట్ ఇన్చార్జ్ పనితీరును కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పరిశీలించనున్నారు. ఏ స్థాయిలో పొరపాటు ఉంటే ఆ స్థాయిలో తప్పులు సరిదిద్దుకునేలా ప్రతినెలా నివేదికలు ఇవ్వనున్నాయి. బూత్ స్థాయి నుంచి ఇంఛార్జి స్థాయి ప్రతీ ఒక్కరి పనితీరు ఎప్పటికప్పుడు పరిశీలించి తగిన ప్రాధాన్యత ఇచ్చి పదవుల్లో ప్రాధాన్యం కల్పించాలని చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు.

jayabheridaily.com
ప్రభాత జయభేరి



## తెలంగాణ సీజేగా అలోక్

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ హైకోర్టుకు ఇద్దరు కొత్త జడ్జీలు నియమితులయ్యారు. రాష్ట్రానికి కొత్త సీజే నియామకం జరిగింది. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అలోక్ అరాధే నియమితులయ్యారు. జస్టిస్ అలోక్ అరాధే ప్రస్తుతం కర్ణాటక హైకోర్టు జడ్జిగా కొనసాగుతున్నారు. ఛత్తీస్‌గఢ్ హైకోర్టు జడ్జిగా సేవలు అందిస్తున్న మరో జడ్జి జస్టిస్ సామ్ కొశాయ్ తెలంగాణ హైకోర్టు జడ్జిగా ట్రాన్స్ ఫర్ అయ్యారు. పలువురు జడ్జిల బదిలీలకు సుప్రీంకోర్టు కొలీజియం జులై 5న సిఫారసు చేయడం తెలిసిందే. మొత్తం ఐదుగురు జడ్జిల బదిలీకి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తెలంగాణ హైకోర్టుతో పాటు కేరళ, ఒడిశా, గుజరాత్ రాష్ట్రాల హైకోర్టులకు ప్రధాన న్యాయమూర్తులను కేంద్ర ప్రభుత్వం నియించినట్లు ప్రకటించింది. ఈ వివరాలను కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ ట్విట్టర్ లో పోస్ట్ చేశారు. గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సునితా అగర్వాల్ నియమితులయ్యారు. ప్రస్తుతం అలహాబాద్ హైకోర్టులో జడ్జిగా సేవలందిస్తున్నారు. కేరల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఆశిష్ జే దేశాయ్ నియమితులయ్యారు. వారు ప్రస్తుతం గుజరాత్ హైకోర్టుకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా చేస్తున్నారు. ఒడిశా హైకోర్టు సీజేగా సుభాషిస్ తలపత్ర నియమితులు కాగా, ప్రస్తుతం అదే కోర్టులో జడ్జిగా వ్యవహరిస్తున్నారు. ఒడిశా హైకోర్టు ప్రస్తుత సీజే ఎస్ మురళిధర్ ఆగస్టు 7న రిటైర్మెంట్ కానున్నారు.

**తెలంగాణ హైకోర్టు కొత్త సీజే ప్రస్థానమిలా..**

జస్టిస్ అలోక్ అరాధే 1964 ఏప్రిల్ 13న ప్రస్తుత ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలోని రాయ్ పూర్ లో జన్మించారు. 1988లో న్యాయవాదిగా కెరీర్ ప్రారంభించారు. ఈ క్రమంలో 2009 డిసెంబరు 29న మధ్యప్రదేశ్ హైకోర్టు జడ్జిగా నియమితులయ్యారు. అనంతరం 2016 సెప్టెంబరు 16న జమ్మూ కశ్మీర్ న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. ఆ రాష్ట్ర జ్యూడీషియల్ అకాడమీకి, లీగల్ సర్వీసెస్ అథారిటీకి ఛైర్మన్ గా నియమితులై సేవలు అందించారు. 2018లో 3 నెలల పాటు జమ్మూ కశ్మీర్ హైకోర్టు తాత్కాలిక సీజేగా వ్యవహరించారు. 2018 నవంబరు 17 నుంచి కొంతకాలం కర్ణాటక హైకోర్టు జడ్జిగా చేశారు. ఆపై అదే రాష్ట్ర హైకోర్టు సీజేగా నియమితులై సేవలందించారు. ఇటీవల కొలీజియం కొందరు జడ్జీల పేర్లను సిఫార్సు చేయడం, అందుకు రాష్ట్రపతి ఆమోదముద్ర వేయడంతో బుధవారం తెలంగాణ హైకోర్టు సీజేగా నియమితులయ్యారు.



## తెలంగాణలో బీఎస్పీ ఒంటరి పోరు

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల విషయంలో బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) అధినేత్రి మాయావతి కీలక నిర్ణయం తీసుకున్నారు. త్వరలో జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరిగానే బరిలోకి దిగుతుందని ప్రకటించారు. తెలంగాణతో పాటు త్వరలో ఎన్నికలు జరగనున్న రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తిస్‌గఢ్ రాష్ట్రాల్లోనూ బీఎస్పీ ఒంటరిగానే పోటీ చేస్తుందన్నారు. ఈ సందర్భంగానే వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లోనూ ఉత్తరప్రదేశ్‌లో ఎలాంటి పొత్తులు లేకుండానే ఎన్నికల బరిలోకి దిగనున్నట్లు పేర్కొన్నారు.ప్రతిపక్షాలు అధికారికంగా 26 పార్టీల I.N.D.I.A కూటమి ఏర్పాటు, అధికార బీజేపీ నేతృత్వంలోని 38 పార్టీల ఎన్‌డీఏ సమావేశాన్ని నిర్వహించిన ఒక రోజు తర్వాత.. బీఎస్పీ చీఫ్ మాయావతి తన పార్టీ ఏ పక్షంతోనూ కలిసి వెళ్లదని, రెండింటికీ దూరంగా ఉంటుందని, రానున్న ఎన్నికలకు ఒంటరిగానే వెళ్తుందనన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆమె ఈ విధమైన ప్రకటన చేశారు. అయితే హర్యానా, పంజాబ్ తదితర రాష్ట్రాల్లో మాత్రం ప్రాంతీయ పార్టీలతో కలిసి ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం ఉందన్నారుఇంకా కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి 'కులతత్వ, పెట్టుబడిదారీ' పార్టీలతో పొత్తు పెట్టుకుందని ఆరోపిస్తూ, బీజేపీ ఎన్‌డీఏని బలపరుస్తోందని.. అయితే 'వారి విధానాలు ముస్లిం, దళితులకు వ్యతిరేకం'మని పేర్కొన్నారు. ప్రతి పేదవాడి ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని 2014లో బీజేపీ హామీ ఇచ్చిందని, అది నేటికి నెరవేర్చలేదని, కాంగ్రెస్ కూడా అంతేనని మాయావతి అన్నారు.కాగా, 2019 లోక్‌సభ ఎన్నికలకు ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ)తో పొత్తు పెట్టుకుని బీఎస్పీ పోటీ చేసింది. అప్పుడు బీఎస్పీ 19.43 శాతం ఓట్లతో పాటు 10 స్థానాలను కైవసం చేసుకోగా, సమాజ్‌వాదీ పార్టీ 5 స్థానాల్లో గెలిచింది. 2022 UP అసెంబ్లీ ఎన్నికలలో బీఎస్పీ 12.88 శాతం ఓట్లను పొంది, కేవలం ఒక స్థానాన్ని మాత్రమే గెలుచుకుంది. అంతకముందు జరిగిన 2017 యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ మొత్తం 403 స్థానాల్లో పోటీ చేసి 19 స్థానాల్లో మాత్రమే గెలుపొంది. అలాగే 81 స్థానాల్లో డిపాజిట్ కోల్పోయింది.

# కిషన్ రెడ్డి అరెస్ట్.. హై డ్రామా

**జయభేరి, హైదరాబాద్ :**

నేనేమైనా టెర్రరిస్టునా? నా బండినే ఆపుతారా?.. కేంద్ర మంత్రి కాన్వాయ్‌కి వెహికిల్ అడ్డం పెడతారా..? లా అండ్ ఆర్డర్ బాధ్యత నాపై కూడా ఉంది.. డబుల్ బెడ్రూం ఇళ్ళను పరిశీలిస్తే మీకేంటి బాధ.. అంటూ కేంద్ర మంత్రి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి హైదరాబాద్ పోలీసులపై ఫైర్ అయ్యారు. డబుల్ బెడ్రూం ఇళ్లను పరిశీలించేందుకు వెళ్తే మీకేంటంటూ పోలీసులను ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తీరును ఎండగడుతూ.. బాట సింగారంలోని డబుల్ బెడ్రూం ఇళ్లను పరిశీలించేందుకు.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఛలో బాట సింగారం కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఛలో బాట సింగారం కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తలకు దారితీసింది. ఉదయం నుంచే.. పోలీసులు బీజేపీ నేతలను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బాటసింగారం వెళ్తుండగా.. పోలీసులు కిషన్ రెడ్డితోపాటు.. రఘునందన్ రావు, పలువురు బీజేపీ రాష్ట్ర నేతలను అడ్డుకున్నారు. దీంతో కిషన్ రెడ్డి వర్షంలోనే రోడ్డుపై భైటాయించి నిరసన తెలిపారు. ఈ క్రమంలో బీజేపీ కార్యకర్తలు , పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది.అనంతరం కిషన్ రెడ్డి సహా.. పలువురు నేతలను పోలీసులు అరెస్టు చేసి.. కేంద్రమంత్రి కాన్వాయ్ లోనే తరలించారు. నాంపల్లి బీజేపీ కార్యాలయానికి తరలిస్తున్నారు. కిషన్‌రెడ్డి, రఘునందన్ అరెస్టుకు ముందు.. నాయకులందరినీ పోలీసులు అదుపులోకి తీసుకుని తరలించారు. బీజేపీ నేతలు అందరినీ.. నగరంలోని పలు పోలీసు స్టేషన్లకు తరలించారు. కిషన్‌రెడ్డిని పోలీసులు అడ్డుకోవడంతో భగ్గుమన్న బీజేపీ కార్యకర్తలు.. పోలీసు వాహనాలకు అడ్డుగా నిల్చొని ఆందోళన చేశారు.అయితే, బాటసింగారం పోరుబాటకు పర్మిషన్ అడగలేదని.. అందుకే బీజేపీ నేతల ముందస్తు హౌస్ అరెస్ట్‌లు చేశామని పోలీసులు తెలిపారు. పార్టీ అధ్యక్షుడి హోదాలో కార్యక్రమానికి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారని.. ఇది పార్టీ పరమైన కార్యక్రమం కాబట్టే కిషన్‌రెడ్డిని అభ్యర్థించామని.. చివరకు అరెస్టు చేశామని తెలిపారు. దీంతో ఓఆర్ఆర్ పై ట్రాఫిక్ జామ్ అయింది.



**ఛలో బాట సింగారం**

ఛలో బాట సింగారం.. తెలంగాణ రాజకీయాలను మరింత హీటెక్కించింది. కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తలపెట్టిన 'ఛలో బాట సింగారం' కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలించేందుకు వెళుతున్న బీజేపీ నాయకులను ముందుస్తు అరెస్ట్ చేసిన పోలీసులు.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని అడ్డుకున్నారు. బాట సింగారం వెళ్తున్న కిణషన్ రెడ్డిని అడ్డుకోవడంతో.. ఆయన పోలీసులపై ఫైర్ అయ్యారు. ఎందుకు అడ్డుకుంటున్నారంటూ పోలీసులను నిలదీశారు. దీంతో శంషాబాద్ లో ఉద్రిక్తత కొనసాగుతోంది. బీజేపీ నేతలు - పోలీసుల మధ్య వాగ్వాదం కొనసాగుతోంది. పోలీసులకు వ్యతిరేకంగా బీజేపీ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. ఇప్పటికే పలువురని పోలీసులు అరెస్టు చేసిన పోలీసులు.. బాట సింగారం వెళ్లడానికి అనుమతి లేదంటూ పేర్కొంటున్నారు. చివరకు కిషన్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేసి.. పోలీస్ స్టేషన్ కు తరలిస్తున్నారు.ఛలో బాట సింగారానికి పిలుపునిస్తే ప్రభుత్వం అన్యాయంగా అరెస్ట్‌లు చేస్తోందని మండిపడ్డారు బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్. ఆంధ్రా పాలకులు ఇలాగే వ్యవహరిస్తే తెలంగాణ రాష్ట్రం వచ్చేదా అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ఇచ్చిన హామీ ప్రకారం పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని ఈటల డిమాండ్ చేశారు.

**పోలీసులు దుర్మార్గంగా ప్రవర్తన**

కేంద్రమంత్రి పట్ల తెలంగాణ పోలీసులు దుర్మార్గంగా ప్రవర్తించారని ఎమ్మెల్యే రఘునందన్‌రావు మండిపడ్డారు. కచ్చితంగా ప్రభుత్వం తీరుపై, పోలీసుల ప్రవర్తనపై కేంద్రానికి ఫిర్యాదు చేస్తామన్నారు. ఓ వైపు పార్లమెంట్ నడుస్తుండగానే కేంద్రమంత్రిపై దురుసుగా ప్రవర్తించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో మోసం చేస్తుంటే ప్రతిపక్షంగా బీజేపీ అడగతం తప్పా అని నేతలు ప్రశ్నిస్తున్నారు. పరిశీలనకు వెళ్తుంటే ఎందుకు అడ్డుకుంటున్నారని నిలదీశారు. ఉదయం ఐదు గంటల నుంచే పోవలీసలు తమ వాహనాలను తీసుకొచ్చి ఇళ్ల చుట్టూ మోహరించారని ఆరోపించారు డీకే అరుణ. బాటసింగారం వద్ద డబుల్ బెడ్ రూం ఇళ్ళను పరిశీలించాలని బీజేపీ నిర్ణయిస్తే జంటనగరాల్లో ఉన్న బీజేపీ నాయకులను పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు ఈటల రాజేందర్. ప్రతీసారి అధికార పార్టీకి ఇది అలవాటుగా మారిందన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసనలు చేసే హక్కు ప్రతిపక్షాలకు ఉందని... ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే బాధ్యత ఉంటుందని గుర్తు చేశారు. కేసీఆర్ నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. తమను నిర్బంధించినంత మాత్రాన పోరాటం ఆగదని... కేసీఆర్ తాటాకు చప్పుళ్లకు ఎవరూ భయపడరని... అరెస్టులు కొత్తకాదని అభిప్రాయపడ్డారు.

# ఈనెల 21 నుంచి ఓటరు జాబితా పరిశీలన

**జయభేరి, ఏలూరు :**

జిల్లాలో ఈ నెల 21 నుంచి నెల రోజులపాటు జిల్లా వ్యాప్తంగా ఇంటింటా ఓటరు జాబితా పరిశీలన చేపట్టనున్నట్లు కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21 నుంచి ఆగస్టు 21 తేదీ వరకు సమగ్ర ఓటరు సర్వే ప్రక్రియను బూత్ లెవల్ అధికారులు నిర్వహిస్తారన్నారు. ఈ దృష్ట్యా దోషరహిత, పారదర్శకంగా ఓటరు జాబితా రూపకల్పనకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. అర్హత ఉన్న వారికి ఓటుహక్కు కల్పించేందుకు ఫారం 6 ద్వారా ధరఖాస్తు స్వీకరించడం, ఫారం 7 ద్వారా తొలగింపుకు, ఫారం 8 ద్వారా మార్పుల కొరకు ధరఖాస్తుచేసుకోవచ్చన్నారు. అదే విధంగా మృతిచెందిన లేదా శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి వివరాలను ఇంటింటా సర్వేలో నమోదు చేస్తారన్నారు. ఈ సర్వేలో గ్రామ, వార్డు వాలంటీర్లు పాల్గొనరని ఆయన స్పష్టం చేశారు. రాజకీయపార్టీలు బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకోవాలన్నారు. గతంలో ఓటరు నమోదుకు జనవరి ఒకటవ తేది ప్రాతిపదికగా ఉండేదని ప్రస్తుతం సంవత్సరంలో నాలుగు విడతలుగా అనగా జనవరి 1వ తేదీ, ఏప్రిల్ 1వ తేదీ, జూలై 1వ తేదీ, అక్టోబరు 1వ తేదీల ప్రాతిపదికగా ఓటర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. 10 ధరఖాస్తులకు మించి ఓకే సమయంలో ఒకేరోజు బిఎల్ఓలకు సమర్పించడానికి వీలులేదన్నారు. బూత్ లెవల్ అధికారులు స్వీకరించిన వివరాలను ప్రతి మంగళవారం నియోజకవర్గ స్థాయిలో, ప్రతి బుధవారం జిల్లాస్థాయిలో పరిశీలించడం జరుగుతుందన్నారు. ఓటర్ల నమోదు, తొలగింపు అంశాలపై ఏమైనా సమస్యలుంటే బుధవారం మీటింగ్ లో చర్చించి వాటిని పరిష్కరించడానికి వెంటనే చర్యలు తీసుకుంటారని తెలిపారు. అర్హులైన ప్రతిఒక్క ఓటరును ఓటరు జాబితాలోఖచ్చితంగా ఉంచడం జరుగుతుందని నాఓటు పోయిందని ఏ ఒక్కరూ ఫిర్యాదుచేసేందుకుఆస్కారం లేకుండా దోషరహిత ఓటర్ల జాబితా రూపొందించడంలో గుర్తింపుపొందిన రాజకీయపార్టీలు సహకరించాలన్నారు. పోలవరం ప్రాజెక్ట్ ఆర్ అండ్ ఆర్ సందర్భంగా నిర్వాసితులు ఆయా ప్రాంతాలకు వెళ్లినందున ఆ విషయంపై ప్రత్యేక దృష్టిపెట్టి అర్హులైన వారందరిని ఓటరు జాబితోలో ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ముందస్తు రివిజన్ కార్యకలాపాలను ఆయన వివరిస్తూ ఈ నెల 21 నుంచి ఆగస్టు 21వరకు బిఎల్ఓలద్వారా ఇంటింటికి ధృవీకరణ కార్యక్రమం ఉంటుందని ఆగస్టు 22 నుంచి సెప్టెంబరు 29 వరకు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, పునః ఏర్పాట్లు ఫొటోగ్రాఫ్ ప్రక్రియనిర్వహించడం జరుగుతుందన్నారు. సెప్టెంబరు 30 నుంచి అక్టోబరు 16 వరకు ఫార్మెట్ 1 నుంచి 8 వరకు తయారీ, 2024 జనవరి 1వ తేదీ అర్హత తేదీగా సూచించే సప్లిమెంట్స్, ఇంటిగ్రేటెడ్ డ్రాఫ్ట్ రోల్ తయారీ ఉంటుందన్నారు. అక్టోబరు 17వ తేదీ ఇంటిగ్రేటెడ్ డ్రాఫ్ట్ ఎలక్ట్రోరల్ రోల్ ప్రచురణ చేయడం జరుగుతుందన్నారు. ఓటరు జాబితాపై వచ్చిన వినతులను అర్జీలును, ఫిర్యాదులను అక్టోబరు 17 నుంచి నవంబరు 30 వరకు స్వీకరిస్తామన్నారు. క్లైయిమ్‌లు, అభ్యంతరాలను రెండు శని, ఆదివారాల్లో ప్రత్యేక తేదీల్లో నిర్వహించి స్వీకరించడం జరుగుతుందన్నారు. డిశంబరు 26వ తేదీన దావాలు, అభ్యంతరాలు తొలగింపు ఉంటుందన్నారు. 2024 జనవరి 1వ తేదీన ఓటర్ల జాబితాను తనిఖీచేసి తుది ప్రచురణకోసం ఎన్నికల కమీషన్ అనుమతి పొందడం జరుగుతుందన్నారు. 2024 జనవరి 5వ తేదీన ఓటర్ల జాబితా తుది ప్రచురణ జరుగుతుందన్నారు. సమావేశంలో సిరాభరత్(బిఎస్పీ), నెరుసు నెలరాజ(బిజెపి) పి. కిషోర్(సిపియం), ఆర్. రామ్మోహనరావు(కాంగ్రేస్), బొద్దాని శ్రీనివాస్(వై.ఎస్.ఆర్.సిపి) , పాలి ప్రసాద్ ( టిడిపి) పాల్గొన్నారు.



# జగనన్న హామీల అమలుకై మున్సిపల్ కార్మికుల రిలే నిరాహార దీక్షలు

**జయభేరి, బద్వేలు :**

బద్వేలు మున్సిపల్ కార్యాలయం వద్ద బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారం రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది. ఈ దీక్షలను ఐక్య ఉపాధ్యాయ సంఘం (యుటిఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఓబుల రెడ్డి పూలమాలలు వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రు పాదయాత్ర సందర్భంగా, ప్రతిపక్షనేతగా అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన వాగ్దానం ప్రకారం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయలని,కరోనా బారిన పడి మరణించిన,విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కార్మికులకు గరీబ్ కళ్యాణ్ యోజన ఇన్సూరెన్స్ స్కీమ్ పథకం ద్వారా 50 లక్షల రూపాయలు చెల్లించాలని, పారిశుద్ధ్య కార్మికులకు ఇస్తున్న మాదిరిగానే ఇతర విభాగాల కార్డులకు కూడా ఆరోగ్య భత్యం( కింద ప్రతి నెల 6,000/ చెల్లించాలని,సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని,వస్తున్న సమస్యలను పరిష్కరిచాలని, పట్టణాల విస్తరణ పెరిగి ఘన ద్రవ వ్యర్థ పదార్థముల చెత్తవడకములు పెరిగాయని, వాటికనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలని,కార్మికులకు పనిముట్లు, యూనిఫారం, సబ్బులు, నూనెలు, చెప్పులు, టవల్స్, స్టిచ్చింగ్ చార్జీలు సక్రమంగా అందించాలని, మరణించిన కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల కుటుంబాలలో ఒకరికి ఉపాధి కల్పించాలని, రిటైర్ అయిన ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ మంజూరు చేయాలని, రెగ్యులర్ ఉద్యోగులకు సరెండర్ లీవ్ లు, సర్వీస్ ఇంక్రిమెంట్లు చెల్లించాలని, జిపిఎఫ్ అకౌంట్లు ప్రారంభించాలని, సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని మరియు తదితర సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉదాసీనతను వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కార్మికులు చేస్తున్న పోరాటానికి ఐక్య ఉపాధ్యాయ సంఘం (యుటిఎఫ్) తమయొక్క సంపూర్ణమైన మద్దతుని తెలియజేస్తుందని రానున్న కాలంలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులందరూ కలిసి ఐక్య పోరాటాలు నిర్వహించి సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. మొదటిరోజు దీక్షలో గడ్డం క్రిష్ణయ్య, తేళ్ల వంశీ,దియ్యాల చంద్ర,ఇండ్ల సుబ్బారామయ్య,నాగరపు సురేష్, కలివెల ప్రసాద్, తేళ్ల సునీల్,దియ్యాల వెంకటేశ్వర్లు,తేళ్ల సురేష్,కాలువ చిన్నరాజు లు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె.నాగేంద్రబాబు, బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ @ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ అధ్యక్షుడు పులి శ్యాంప్రవీణ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు దియ్యాల హరి, ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాసులు,దియ్యాల దేవమ్మ, ప్రధాన కార్యదర్శి దియ్యాల నాగేంద్రబాబు,కోశాధికారి కాలువ శివకుమార్, సహాయ కార్యదర్శులు నాగరపు సత్యరాజు, బద్వేలు ప్రవీణ్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు తేళ్ల కిరణ్,ఇండ్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# మణిపూర్ ఘటనపై సుప్రీంకోర్టు ఆగ్రహం

**జయభేరి, న్యూ డిల్లీ :**



మణిపూర్‌లో కుకీ తెగకు చెందిన మహిళను నగ్నంగా ఊరేగించిన ఘటనపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ దాడి ఘటనను మణిపూర్ మహిళలపై అమానవీయ చర్యలను ఖండించింది. రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతుంటే ఏం చేస్తున్నారని నిలదీసింది. నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తెలపాలని ఆదేశించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోతే తామే చర్యలకు ఉపక్రమిస్తామని స్పష్టం చేసింది. తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది.మణిపూర్‌లో చెలరేగిన అల్లర్ల మాటున మహిళలపై దారుణాలు జరుగుతున్నట్టు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించిన ఘటన తాజాగా బయటపడింది. మే 4న కాంగ్‌పోక్పి జిల్లాలో జరిగిన ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరితో అక్కడి మహిళలు తీవ్ర వ్యధను అనుభవించారు. ఓ వర్గం వారు ప్రత్యర్థి వర్గానికి చెందిన ఇద్దరు మహిళలను వివస్త్రలను చేశారు. అనంతరం వారిని గ్రామ వీధుల్లో ఊరేగించారు. నిస్సహాయ స్థితిలో ఉన్న వారి ఆర్తనాదాలను ఎవరూ పట్టించుకోకుండా వికృతంగా ప్రవర్తించారు. ఈ ఘటనపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ధోరణి కారణంగానే దారుణాలు జరుగుతున్నట్టు పలువురు మండిపడుతున్నారు.

**ఆ వీడియోలు తొలగించండి.. కేంద్రం ఆదేశాలు**

ఈ క్రమంలో మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించిన వీడియో వైరల్ కావడంపై కేంద్ర ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ వీడియోలను వెంటనే తొలగించాలని ట్విట్టర్‌తో సహా ఇతర అన్ని సోషల్ మీడియా సంస్థలకు ఆదేశాలు జారీ చేసింది. శాంతి భద్రతలు, ఇతర కారణాల దృష్ట్యా తక్షణమే వీడియోలను తొలగించాలని ఆదేశించింది. భారతీయ చట్టాలకు కట్టుబడి ఉండాలని సూచించింది.

# తెలుగు రాష్ట్రాల్లో ముసురు

**జయభేరి, హైదరాబాద్ :**

తెలుగు రాష్ట్రాల్లో ముసురు కమ్మేసింది. నాలుగు రోజుల నుంచి పడుతున్న వర్షాలు రైతులకు ఆనందాన్ని పంచుతోంది. నైరుతి రుతుపవనాలు ముందుగానే తెలుగు రాష్ట్రాలకు తాకినా సరైన వానల్లేక వ్యవసాయం ఇబ్బంది పడింది. అయితే నాలుగైదు రోజుల నుంచి ఊపందుకున్న వర్షాలు ఊరటనిస్తున్నాయి. స్థానికంగా కురుస్తున్న వర్షాలు, ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద కారణంగా నదులు ఉప్పొంగుతున్నాయి. ముఖ్యంగా గోదావరి ఉద్ధృతి పెరుగుతోంది. గోదావరితోపాటు శబరి నదుల్లో వరద ఉద్ధృతి పెరుగుతోంది. భద్రాచలం వద్ద ప్రవాహం జోరుగా ఉంది. ఈ ప్రవాహం 43 అడుగులు దాటితే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు అధికారులు. గోదావరి ప్రవాహం పెరుగుతుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. లోతట్టుప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. ప్రవాహం పెరిగితే అక్కడి నుంచి సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని సూచనలు చేస్తున్నారు. ఇప్పటికే వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి.



భారీ వర్షాలకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లాల్లో చెరువులు వాగులు నిండిపోయాయి. ఖమ్మంలో చాలా వరకు చెరువులు జలకళను సంతరించుకున్నాయి. కొత్తగూడెం, మణుగూరులో బొగ్గు ఉత్పత్తికి వర్షం అంతరాయంగా మారింది. భూపాలపల్లిలోని కేటికే 2,3 ఓపెన్ కాస్ట్‌లో బొగ్గు ఉత్పత్తిని నిలిపేశారు. వరంగల్ జిల్లాలో కొన్ని గ్రామాల్లో చెరువులు తెగి రోడ్లు కొట్టుకుపోవడంతో రాకపోకలు బంద్ అయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా ప్రాంతంలో వర్షాలు కురుస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ వెదర్‌మ్యాన్ ఇచ్చిన సమాచారం మేరకు ఒడిశా మీదుగా కొనసాగుతున్న అల్పపీడనం వల్లో చినుకులు, తేలికపాటి వర్షాలే ఉంటాయన్నారు. ఉభయ గోదావరి, ఏలూరు, కాకినాడ, ఎన్.టీ.ఆర్. జిల్లాల్లో చినుకులు, తేలికపాటి వర్షాలుంటాయి. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు చూడొచ్చు.

# రెండు రోజుల పాటు స్కూళ్లకు సెలవులు



తెలంగాణాలో గత మూడు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తూనే ఉంది. దీంతో రాష్ట్రంలో పాఠశాలలకు రెండు రోజుల పాటు సెలవులు ప్రకటించారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకే సెలువులు ఇచ్చినట్లు సర్కారు చెబుతోంది. హైదరాబాద్‌లో 75 గంటలుగా ఎడతెరిపి లేకుండా వర్షం పడుతూనే ఉంది. నాలాలు పొంగడంతో పలు ప్రాంతాల్లోని రహదారులన్నీ నీట మునిగాయి. దీంతో నగరవాసులు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ హెచ్చరికలు జారీ చేసింది. భారీ వర్షాలు కారణంగా భాగ్యనగరంలోని పలు చోట్ల చెట్లు విరిగిపడ్డాయి. ఈ క్రమంలోనే నగరవాసులు జీహెచ్ఎంసీకి ఫిర్యాదులు చేశారు. దాదాపు 60 మంది వరకూ ఫిర్యాదు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. మాదాపూర్ 5 సెం.మీ, కేపీహెచ్ బీలో 4.98 సెం.మీ, మూసాపేట 4.73 సెం.మీ, జూబ్లీ హిల్స్ 4.65 సెం.మీ, మియాపూర్ లో 7.40 సెం.మీ, టోలీ చౌకీ 6.65 సె.మీ, హైదరాదాద్ 5.68 సెం.మీ వర్షం కురిసింది. మరోవైపు గత మూడు రోజులుగా ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో భద్రాచలం వద్ద నీటిమట్టం క్రమేపీ పెరుగుతుంది. నిన్న రాత్రి 34 అడుగుల వద్ద వున్న గోదావరి ప్రస్తుతం 39 అడుగుల వద్ద ప్రవహిస్తుంది. ఈరోజు మధ్యాహ్నం వరకు మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. 43 అడుగులకు చేరితే మొదటి ప్రమాద హెచ్చరిక ప్రకటిస్తారు. ఎగువన ఉన్న తాలిపేరు, మేడిగడ్డ ప్రాజెక్టుల నుంచి భారీగా వరద నీటిని విడుదల చేయడంతో వరద మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. కలెక్టర్ ప్రియాంక వరద పరిస్థితిపై అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించి తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చించారు. పునరావాస కేంద్రాలను సిద్ధం చేశారు.ఆవర్తనం వాయువ్య బంగాళాఖాతం పరిసరాల్లాలోని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలోని, ఉత్తర ఆంధ్రప్రదేశ్ తీరం దక్షిణ ఒడిశా తీరంలో ఉండి, సగటు సముద్ర మట్టం నుంచి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతూ ఎత్తుకు వెళ్లే కొలది దక్షిణ దిశ వైపు వంగి ఉంది. ఈ ఆవర్తన ప్రభావం వల్ల వాయువ్య, పరిసరాల్లోని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఒక అల్పపీడన ప్రాంతం ఏర్పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు.

ఈ వాతావరణ పరిస్థితుల ప్రభావం వల్ల ఈరోజు రేపు తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు అనేక చోట్ల కురిసే అవకాశం ఉంది. ఎల్లుండి తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశం ఉంది. రెండు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలో కురిసే అవకాశాలు ఉన్నాయి.రాష్ట్రంలో ఈదురు గాలులు గంటకు 30నుంచి 40కి.మీ వేగంతో వీచే అవకాశం ఉంది. మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. భారీ వర్షాలు ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

# మణిపూర్‌లో మహిళలను దారుణంగా హింసించిన



**జయభేరి, ఇంపాల్ :**

మణిపూర్‌లో ఇప్పటి వరకూ జరిగిన హింస ఒకెత్తైతే..ఇటీవలే వెలుగులోకి వచ్చిన ఓ పాత వీడియో సృష్టించిన సంచలనం మరో ఎత్తు. పార్లమెంట్‌నీ ఇది కుదిపేస్తోంది. రెండు నెలల క్రితం ఓ మహిళను నగ్నంగా ఊరేగించిన వీడియో ఇప్పుడు వైరల్ అయింది. ఫలితంగా... అన్ని పార్టీలు బీజేపీపై తీవ్రంగా మండి పడుతున్నాయి. పార్లమెంట్‌లో చర్చ జరగాల్సిందేనని డిమాండ్ చేస్తున్నాయి. ఇప్పటికే నిందితుడుని అరెస్ట్ చేశారు. ఈ క్రమంలోనే మణిపూర్ ముఖ్యమంత్రి బైరెన్ సింగ్ ఈ వీడియోపై స్పందించారు. నిందితులందరినీ కఠినంగా శిక్షిస్తామని తేల్చి చెప్పారు. నిందితులకు ఉరిశిక్ష వేసే యోచనలో ఉన్నామని సంచలన వ్యాఖ్యలు చేశారు. మహిళలను అలా అవమానించడాన్ని చూసి గుండె మండిపోయిందని అన్నారు. సుమోటోగా స్వీకరించిన పోలీసులు వెంటనే నిందితుడిని అరెస్ట్ చేశారని ట్విటర్‌లో పోస్ట్ చేశారు. "ఇద్దరు మహిళలపై అమానుషంగా ప్రవర్తించిన వీడియో చూసి నా గుండె మండిపోయింది. చాలా దారుణమైన చర్య ఇది. ఈ ఘటనను సుమోటోగా స్వీకరించాం. పోలీసులు వెంటనే రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. నిందితుడిని అరెస్ట్ చేశారు. ప్రస్తుతానికి దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరుగుతోంది. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవడమే కాదు..ఉరిశిక్ష వేసే ఆలోచనలో కూడా ఉన్నాం. ఇలాంటి అమానవీయ ఘటనలకు మన సమాజంలో తావు లేదు"రెండు నెలల క్రితం మణిపూర్‌లో ఇద్దరు మహిళలపై ఓ గుంపు దాడి చేసి నగ్నంగా ఊరేగించి, సామూహిక అత్యాచారానికి పాల్పడింది. ఈ వీడియో బుధవారం సోషల్ మీడియా గ్రూపుల్లో విస్తృతంగా సర్క్యులేట్ అయింది. ఈ వీడియోపై ప్రతిపక్షాలు, పౌర సమాజం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ దారుణం మే 4 నాటిదని పోలీసులు చెబుతున్నారు. కాంగ్‌పోక్‌పి జిల్లాలోని సైకుల్ పోలీస్ స్టేషన్‌లో ఆ గ్రామ పెద్ద ఈ దుర్ఘటనపై ఫిర్యాదు చేశారని... జీరో ఎఫ్ఐఆర్ నమోదుచేసినట్టు పోలీసులు చెబుతున్నారు. ఇది తౌబాల్‌లోని నాంగ్‌పోక్ సెక్మా పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిందని అంటున్నారు. ఈ భయంకరమైన దాడి వీడియో వైరల్ కావడంతో స్థానిక గిరిజన నాయకుల ఫోరం (ITLF) ఒక పత్రికా ప్రకటనను విడుదల చేసింది. దీనిపై జాతీయ మహిళా కమిషన్, షెడ్యూల్డ్ తెగల జాతీయ కమిషన్‌ను స్పందించాలని అభ్యర్థించింది. మణిపూర్‌లో హింసాత్మక ఘటనలు ప్రారంభమైన మొదట్లో ఇలాంటివి చాలా జరిగాయని ఐటీఎల్ఎఫ్ సభ్యులు తెలిపారు. మే 4వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు దాదాపు 8001,000 మంది దుండగులు ఆయుధాలతో కాంగ్‌పోక్పి జిల్లాలోని బి ఫైనోమ్ గ్రామంలోకి ప్రవేశించారు. వారు గ్రామంపై విరుచుకుపడ్డారు. ఇళ్లను ధ్వంసం చేసి, గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, వంటసామాగ్రి, బట్టలు, రేషన్, పశువులు, పెంపుడు జంతువులను దోచుకున్నారు. మహిళలను వివస్త్రను చేసి ఊరేగించారు.



# గోదావరిలో ఉద్ధృతి..

## సముద్రంలోకి నీరు వదిలేస్తున్న అధికారులు

**జయభేరి, రాజమండ్రి :**

ఎగువ ప్రాంతాల నుంచి వెల్లువలా వచ్చి పడుతున్న వరద ప్రవాహంతో అఖండ గోదావరిలో వరద ఉధృతి తీవ్రమౌతుంది. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 40 అడుగులకు చేరింది. 43 అడుగులకు చేరితే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉంది. భద్రాచలం నుంచి దిగువకు వస్తున్న వరద ప్రవాహంతో ధవళేశ్వరం సర్ అర్థర్ కాటన్ బ్యారేజ్ వద్ద గోదావరి వరద భారీగా పెరుగుతోంది... ఈరోజు ఉదయం 9 గంటలకు ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద నీటి మట్టం 9.30 అడుగులకు చేరింది. అవుట్ ఫ్లో 4,16,719 క్యూసెక్కుల నీరు ధవళేశ్వరం బ్యారేజ్ నుండి సముద్రంలోకి విడుదల చేశారు. మూడు కాలువల ద్వారా 13,300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి వస్తున్న వరదతో అవుట్ ఫ్లో మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. అఖండ గోదావరి నది ఎగువ పరివాహక ప్రాంతాలలో కురుస్తున్న భారీ వర్షాలకు ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ వద్ద వరద నీరు భారీగా చేరడంతో రాబోయే మూడు రోజుల్లో సుమారు అయిదు లక్షల క్యూసెక్కులు వరద నీరు దిగువకు వచ్చే అవకాశం ఉండడంతో అధికారులు అప్రమత్తం అయ్యారు.

ప్రస్తుతం ధవళేశ్వరం బ్యారేజ్ నుండి నిన్న 1,90,000 క్యూసెక్కుల వరదనీరు దిగువకు విడుదల చేశారు. ఈ రోజు మరింత పెరగడంతో 4,16,719 క్యూసెక్కుల నీరు సముద్రంలోకి వదిలారు. ఇప్పటికే జిల్లా యంత్రాంగం వరద ముందస్తు చర్యల్లో భాగంగా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరిగిందని డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. గోదావరి తీర ప్రాంత ప్రజానీకం అప్రమత్తంగా ఉండాలని జిల్లా యంత్రాంగం వరద హెచ్చరికలు ఎప్పటికప్పుడు తెలియజేయడం జరుగుతుందని కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో, ధవళేశ్వరం లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో హైఅలర్ట్**

అంబేద్కర్ కోనసీమ జిల్లా లో ఆలమూరు మండలం బడిగువానిలంక, కపిలేశ్వరపురం మండలం అద్దంకి వారిలంక, కేదారిలంక ,పాలేపులంక, కే గంగవరం మండలం శేరిలంక కోటిపల్లి, పి గన్నవరం మండలం జీ. పెదపూడి ప్రాంతాలు ముందుగా వరద ప్రభావానికి గురయ్యే అవకాశం ఉన్నందున ఎనిమిది బోట్లు సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ బోట్లు నిర్వహణ సంబంధించి మత్స్యశాఖ అధికారులు నియమించడం జరిగిందని ఆయన వెల్లడించారు.

**కంట్రోల్ నెంబర్ల ఏర్పాటు..**

వరద పరిస్థితులను ఎదుర్కొనేందుకు కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అంతేకాకుండా ప్రతి వరద ప్రభావిత ప్రాంతానికి ప్రత్యేక అధికారులను నియమించామని వారి వివరాలు వారి ఫోన్ నెంబర్లను కూడా వెల్లడించారు. కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 18004252532, ధవలేశ్వరం కంట్రోల్ రూమ్ నెంబర్ 0883 2417066, ఆలమూరు, కపిలేశ్వర పురం మండలాలు, ఎన్ డేవిడ్ రాజు Ph.9948029350, ఎన్ నవ్య Ph.9866443065, కే గంగవరం మండలం , ఎన్ డేవిడ్ రాజు Ph.9948029350, నాయుడు దిలీప్ తేజ Ph.9441604624, పి గన్నవరం మండలం, pdk ప్రసాద్ Ph.7095687724 జి జి బాబూజీ ph 9494957498 లో సంప్రదించాలని సూచించారు.



## టమాటో పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి కాకాణి

**జయభేరి, గూడూరు :**

బహిరంగ మార్కెట్లో టమోటా ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో ప్రభుత్వం గత 15 రోజుల్లో నాలుగు కోట్ల రూపాయలు ఖర్చుతో సబ్సిడీతో ప్రజలకు టమాట కిలో 50 రూపాయల కి అందించేలా చర్యలు తీసుకున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి వెల్లడించారు. గూడూరు పట్టణంలోని రైతు బజార్ లో సబ్సిడీతో టమోటా పంపిణీ కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమ ధ్యేయంగా జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని గత 15 రోజుల నుంచి మార్కెట్లో టమోటా రేటు ఎక్కువగా ఉండటంతో నాలుగు కోట్ల రూపాయల నిధులతో టమాటా కొనుగోలు చేసి రైతు బజార్ల ద్వారా కిలో 50 రూపాయలకే అందించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు టమాటాల కొరకు ప్రజలు బారులు తీరారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు మేరీగా మురళి ,బల్లి కళ్యాణ్ ,ఏఎంసీ చైర్మన్ యమునమ్మ ,వైసిపి నాయకులు పాల్గొన్నారు .

## లివర్ వ్యాధులపై అవగాహనా సదస్సు

**జయభేరి, పాలకొల్లు :**

పాలకొల్లు ఐఎంఏ హాలులో ప్రస్తుతం ఊపిరితిత్తులు లివర్ వ్యాధులపై హైదరాబాద్ యశోద హాస్పిటల్స్ వైద్య నిపుణులు ప్రస్తుత ఆధునిక వైద్య విధానాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు వైద్యులు పాల్గొన్నారు. ఊపిరితిత్తులకు వచ్చే ఆస్మా వ్యాధి ,లివర్ వ్యాధులపై తీసుకోవలసిన వైద్య విధానాలు, అందుబాటులో ఉన్న ఆధునిక వైద్య చికిత్సలపై అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్ వైద్యులు డాక్టర్ శ్యామ్ కుమార్, వై. గోపికృష్ణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఎంఏ సభ్యులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి హెచ్ సత్యనారాయణ మూర్తి, వైద్యులు పాల్గొన్నారు

## యాసిడ్ విక్రయదారులతో పోలీసుల భేటీ

**జయభేరి, మదనపల్లె :**

యాసిడ్ విక్రయదారులు ఎవరికి యాసిడ్ విక్రయిస్తున్నారు అన్న వివరాలకు సంబంధించి ఓ రిజిస్టరును తప్పని సరిగా నిర్వహించాలని డిఎస్పీ కేశప్ప సూచించారు. నేడు మదనపల్లె డిఎస్పీ కార్యాలయంలో యాసిడ్ విక్రయదారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐలు మహబూబ్ బాషా, మురళీకృష్ణ, సత్యనారాయణ, క్రిష్ణయ్య ఉన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ కాన్సంట్రేటెడ్ యాసిడ్ ను ఎవ్వరూ విక్రయించ రాదని, డైల్యూట్ చేసిన యాసిడ్ నే విక్రయించాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లోనూ డైల్యూట్ యాసిడ్ నే ఉపయోగించాలని తెలిపారు. ఎక్కడా యాసిడ్ దాడులు జరగకుండా ఈ చర్యలు చేపట్టడం జరిగిందని వివరించారు.

## రైతు బజార్ లో బియ్యం విక్రయ కౌంటర్ ప్రారంభం

**జయభేరి, మదనపల్లె :**

రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ పై నాణ్యమైన బియ్యం, కందిపప్పును అందిస్తోందని అన్నమయ్య జిల్లా మదనపల్లె ఆర్డీవో మురళి తెలిపారు. నేడు మదనపల్లె పట్టణంలోని రైతు బజారు నందు రైస్ మిల్లర్స్ ఆధ్వర్యంలో బియ్యం అమ్మకానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటరును ఆర్డీవో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శారదమ్మ, డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి, కౌన్సిలర్ ముబీనా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. స్టీమ్ రైస్ బియ్యం కెజీ ధర 46, రా రైస్ 48 రూపాయలు చొప్పున ఒక మనిషికి ఐదు కేజీల మాత్రమే విక్రయించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## పేదరికం లేని సమాజ స్థాపనే లక్ష్యం ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి

**జయభేరి, నందికొట్కూర్ :**

పేదరికం లేని సమాజ స్థాపనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని నందికొట్కూరు మండల పరిషత్ అధ్యక్షులు మురళీ కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని నాగటూరు గ్రామాలలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మురళీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజలకు మేలు చేయాలనే ఆలోచనే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. గడచిన నాలుగు సంవత్సరాల కాలంలో పేదలకు అనేక రకాల సంక్షేమ పథకాలు అందజేశామన్నారు. ఇప్పటికైనా అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందని వారికి, జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా వారికి సంక్షేమ పథకాలు అందజేస్తామని అన్నారు. ముందుగా ఆయనకు గ్రామాలలోని నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామ వైకాపా నాయకులు గ్రామ కంఠం భూములు ఇంటి స్థలాలు మరియు వివిధ రకాల సమస్యలు పరిష్కరించాలని తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాత వైస్ ఎంపీపీ పబ్బతి జ్యోతి. సింగిల్ విండో చైర్మన్ ఉషనయ్య తాసిల్దార్ రాజశేఖర్ బాబు ఎంపీడీవో శోభారాణి ఆర్డబ్ల్యూఏఈ మాధురి అంగన్వాడి సూపర్వైజర్ అనురాధ భూ సర్వే డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ పంచాయతీ కార్యదర్శి రవీంద్ర విఆర్ఓ రసీదు. వైకాపా నాయకులు పబ్బతి రవి, అమర్నాథ్ రెడ్డి ఎం రవి తదితరులు పాల్గొన్నారు.

జయభేరి సినిమా

# బ్లాక్ కలర్ చీరలో నీతా అంబానీ



బ్లాక్ సారీలో బ్యూటిఫుల్‌గా కనిపిస్తోంది నీతా అంబానీ. అమెరికాలో జరిగిన ఓ ఈవెంట్‌లో ఆమె ఈ కొత్త లుక్‌లో దర్శనమిచ్చారు. అబూ జానీ సందీప్ ఖోస్లా డిజైన్ చేసిన ఆ సారీలో నీతా ఎలిగెంట్ లుక్ అదరగొడుతోంది. సాంప్రదాయక చీరలో ఆమె తన హుందాతనాన్ని ప్రదర్శించింది. ఫ్యాషన్ ప్రేమికులకు నీతా తన లుక్‌తో కొత్త జలక్ ఇచ్చింది. బ్యూటీఫుల్‌గా ఉన్న బ్లాక్ సారీని అబూ జానీ సందీప్ ఖోస్లా డిజైన్ చేశారు. బ్లాక్ జార్జెటీ చీరలో నీతా మెరిసిన తీరు హైలెట్. చాలా విన్రమంగా ఆ చీరలో ఆమె గ్లామరస్‌గా కనిపించారు. బ్లాక్ చీరకు సిల్క్ బోర్డర్ డిజైన్ ఇచ్చారు. ఎంబ్రాయిడరీ వర్క్ కూడా చాలా డెలికేట్‌గా ఉంది. ధగధగలాడుతున్న గోల్డ్ జర్దోజి నెమళ్లు ఆ బోర్డర్‌లో ప్రింట్ చేశారు. ఇక ఆ సారీ మీదకు నీతా అంబానీ ప్యూర్ బ్లాక్ బ్లౌజ్ వేసుకుంది. పెద్దగా మేకప్ లేకుండానే నీతా తన నీట్ లుక్‌ను ప్రజెంట్ చేశారు. ఆమె పెట్టుకున్న చెవి రింగులు కూడా మరో ఫ్యాషన్ స్టేట్మెంట్ ఇచ్చేశాయి. న్యూయార్క్ మెట్రోపాలిటన్ మ్యూజియంలో జరిగిన ట్రీ అండ్ సర్పెంట్.. ఎర్లీ బుద్ధిస్ట్ ఆర్ట్ ఇన్ ఇండియా 200 బీసీ-400 సీఈ అన్న ప్రోగ్రామ్‌కు ఆమె హాజరైంది. నిజానికి సందర్భం ఏదైనా.. నీతా తన గ్రాండ్ డ్రెస్సింగ్‌తో అదరగొడుతుంది. ఆమె ఫ్యాషన్ స్టయిల్‌కు ప్రత్యేక అభిమానులు కూడా ఉన్నారు. ఇటీవల భర్త ముఖేశ్ అంబానీతో కలిసి వైట్‌హౌజ్‌లో జరిగిన స్టేట్ డిన్నర్‌కు హాజరైంది. ఇక ఆ మెగా గ్యాదరింగ్ కోసం నీత ఐవరీ, గోల్డ్ కలిసిన బెనారస్ చీరను కట్టుకున్నది. ఆ లుక్‌లో నీతా చాలా అద్భుతంగా దర్శనమిచ్చింది. ఫంక్షన్ ఏదైనా నీతా తన సహజమైన అందాలతో ఆకట్టుకుంటుంది.



# శృంగార గీతం 'సమ్మోహనుడా'

కిరణ్ అబ్బవరం, నేహా శెట్టి జంటగా రత్నం కృష్ణ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'రూల్స్ రంజన్'. సుప్రసిద్ధ నిర్మాత ఏ.ఎం. రత్నం సమర్పణలో స్టార్ లైట్ ఎంటర్టైన్మెంట్ పతాకంపై దివ్యాంగ్ లవానియా, మురళి కృష్ణ వేమూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రింకు కుక్రెజ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అమ్రిష్ గణేష్ సంగీతం అందిస్తున్నారు. అతి కొద్ది కాలంలోనే యువతకి ఎంతగానో చేరువైన నాయకానాయికలు కిరణ్ అబ్బవరం, నేహా శెట్టి కలయికలో వస్తున్న సినిమా కావడంతో 'రూల్స్ రంజన్'పై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ కి, 'నాలో నేనే లేను' పాటకి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. తాజాగా ఈ చిత్రం నుంచి రెండో పాట విడుదలైంది. 'సమ్మోహనుడా' లిరికల్ వీడియోని చిత్ర బృందం గురువారం ఉదయం విడుదల చేసింది. నాయకానాయికలపై చిత్రీకరించిన శృంగార గీతమిది. కిరణ్ అబ్బవరం, నేహా శెట్టి మధ్య కెమిస్ట్రీ చక్కగా కుదిరింది. నాయకానాయికలకు ఒకరిపై ఒకరికున్న మోహాన్ని తెలియజేస్తూ నిప్పు, నీరు నేపథ్యంలో పాటను చిత్రీకరించిన తీరు ఆకట్టుకుంటోంది. అమ్రిష్ గణేష్ స్వరపరిచిన సంగీతం ఓ కొత్త లోకంలోకి తీసుకెళ్లేకా అద్భుతంగా ఉంది. ఇక ఈ పాటకి గీత రచయిత రాంబాబు గోసాలతో కలిసి దర్శకుడు రత్నం కృష్ణ సాహిత్యం అందించడం విశేషం. పాట సందర్భానికి తగ్గట్టుగా వారు అందించిన సాహిత్యం ఆకట్టుకుంటోంది. "సమ్మోహనుడా పెదవిస్తా నీకే కొంచెం కొరుక్కోవా. ఇష్టసఖుడా నడుమిస్తా నీకే నలుగే పెట్టుకోవా" అంటూ నాయిక తన ప్రియుడైన కథానాయకుడికి తన దేహాన్ని అర్పిస్తానని పాడుతున్నట్టుగా పాట ప్రారంభమైంది. "సందెపొద్దే నువ్వెతే చల్లని గాలై వీస్తా. మంచు వర్షం నువ్వే అయితే నీటి ముత్యాన్నవుతా" వంటి పంక్తులలో పాట ఎంతో అందంగా సాగింది. ఇక ఈ పాటని ప్రముఖ గాయని శ్రేయ ఘోషల్ ఆలపించారు. ఆమె తన గాత్రంతో పాటకి మరింత అందాన్ని తీసుకొచ్చారు. ఈ పాటకి శిరీష్ నృత్య రీతులు సమకూర్చారు. మొత్తానికి 'సమ్మోహనుడా' పాట కూడా మొదటి పాట 'నాలో నేనే లేను' తరహాలోనే విశేష ఆదరణ పొందేలా ఉంది.



# ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న 'అశ్విన్స్'

వసంత్ రవి, విమలా రామన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'అశ్విన్స్'. శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర పతాకంపై బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మించారు. సైకలాజికల్ హారర్ థ్రిల్లర్‌గా వచ్చిన ఈ చిత్రం జూన్ 23న విడుదలై ప్రేక్షకుల ప్రశంసలు పొందింది. హారర్ చిత్రలు ఇష్టపడే ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచింది. ఇక ఇదిలా ఉంటే ఈ సినిమా ఓటీటీ రిలీజ్ డేట్‌కు ముహూర్తం కుదిరించుకుంది. ఈ సినిమా హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫాం నెట్‌ఫ్లిక్స్ దక్కించుకుంది. ఈ విషయాన్ని తెలుపుతూ.. "హెచ్చరిక: తెరపై కనిపించే వస్తువులు.. కనిపించే దానికంటే భయంకరంగా ఉండవచ్చు" అంటూ ట్విట్టర్‌లో రాసుకొచ్చింది. కాగా జులై 20నుంచి ఈ మూవీ తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ కానుంది. గత నెల 23న విడుదలైన ఈ సినిమా నెల తిరక్కుండానే ఓటీటీలోకి వచ్చేస్తుంది. కథ విషయానికొస్తే.. అర్జున్ (వసంత్ రవి), అతని స్నేహితులు యూట్యూబర్స్ గా పని చేస్తూ.. హాంటెడ్ ప్రదేశాలు ఉన్న ఇల్లులు, కోటల్లో వ్లాగ్స్ చేస్తుంటారు. అలా ఛానెల్ కోసం డార్క్ టూరిజం మీద ఓ ఎపిసోడ్‌ను చేయాలని లండన్ శివారులోని ఐలాండ్‌లో ఉన్న ఇంటికి వెళతారు. అయితే అక్కడ ప్రముఖ ఆర్కియాలజిస్ట్ ఆర్తి రాజగోపాల్ (విమలారామన్) ఆత్మ తిరుగుతుందని.. పగతో ఆ కోటలో అడుగుపెట్టిన వారందరినీ చంపేస్తుందని తెలుసుకుంటారు. దీంతో అ ఆత్మను ఎలాగైన వారి కెమెరాలో బంధించాలని అనుకుంటారు. మరి అ ఆత్మతో.. అర్జున్, అతని స్నేహితులు ఎలాంటి అనుభవాలు ఎదుర్కొన్నారదే అశ్విన్స్ సినిమా స్టోరీ. ఈ చిత్రానికి కెమెరా: ఎడ్విన్ సాకే, సంగీతం: విజయ్ సిద్ధార్థ్, దర్శకత్వం: తరుణ్‌తేజ్.

# జాన్వీ కపూర్ ఫోటోషూట్.. అభిమానుల గగ్గోలు

జాన్వీ కపూర్, వరుణ్ ధావన్ ఫోటోషూట్ ఫోటోలు ఇప్పుడు ఇంటర్నెట్‌లో హాట్‌టాపిక్‌గా మారాయి. ఆ జంట తాజాగా చేసిన ఫోటోషూట్‌పై కొందరు నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేయగా.. అభిమానులు మాత్రం ఆ ఇద్దర్నీ ఆశీర్వదిస్తున్నారు. ఆ లవ్ స్టోరీ రిలీజ్ కావడానికి ముందే.. ఫిల్మ్ ప్రమోషన్‌లో భాగంగా చేపట్టిన ఆ ఫోటోషూట్ ఇప్పుడు ఆ ఇద్దరు స్టార్‌స్‌ను ఇరకాటంలో పడేసింది. ఆ ఫోటోషూట్‌కు చెందిన ఫోటోలను జాన్వీ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేసింది. చాలా ఇంటిమేట్‌గా ఉన్న ఆ ఫోటోలు కొందరు ఫిల్మ్ లవర్స్‌ను ఇబ్బందిపెట్టాయి. వరుణ్ ధావన్ తొడపై కూర్చున్నట్లుగా ఓ ఫోటో.. ఇక అతన్ని హగ్ చేస్తున్న మరో ఫోటోను జాన్వీ పోస్టు చేసింది. బ్లాక్ డ్రెస్సులో జాన్వీ.. వైట్ అండ్ లెదర్ జాకెట్‌లో వరుణ్ ఉన్న ఆ ఫోటోలపై నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఆ వరుస ఫోటోలపై కొందరు ఎమోజీలతో పంచ్‌లు కూడా విసురుతున్నారు. నిజానికి జాన్వీ పోస్టు చేసిన ఫోటోలపై చాలా వరకు అభిమానులు ఆగ్రహంగానే ఉన్నారు. జాన్వీ ఆంటీ మహేప్ కపూర్ తన కామెంట్ సెక్షన్‌లో హార్ట్ ఐ ఎమోజీని పోస్టు చేసింది. దానికి లవ్ అని కూడా రాసిందామె. ఇక కొందరైతే ఇలాంటి ఫోటోషూట్ అవసరమా అని ప్రశ్నించారు. ఇలాంటివి మాకు నచ్చవు అని కొందరన్నారు. వరుణ్ ధావన్ లక్స్ కోజీ దుస్తుల్ని ప్రమోట్ చేస్తున్నట్లు ఉందని కొందరన్నారు. వరుణ్ ధావన్ భార్య నటాషా దలాల్ మీ లొకేషన్ ఎక్కడో తెలుసుకోవాలని అనుకుంటున్నట్లు కొందరు కామెంట్ చేశారు. పెళ్లి చేసుకున్న తర్వాత ఇలాంటి ఫోటోషూట్ ఏంటని వరుణ్ ను కొందరు ప్రశ్నించారు. ఇక కొందరు అభిమానులు మాత్రం ఆ జంటను డిఫెండ్ చేశారు.



# చిరంజీవి, తమన్నా కెమిస్ట్రీ అదిరింది..



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం భోళా శంకర్. వేదాళమ్ రీమేక్‌గా తెరకెక్కుతున్న ఈ మూవీకి మెహర్‌రమేశ్ దర్శకత్వం వహిస్తున్నాడు. మిల్కీ బ్యూటీ తమన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. కాగా ఈ సినిమా నుంచి ఇప్పటికే భోళా మేనియా, జామ్ జామ్ జజ్జనక పాటలు లాంఛ్ చేయగా.. తాజాగా మిల్కీ బ్యూటి సాంగ్ ప్రోమోను లాంఛ్ చేశారు. మిల్కీ బ్యూటీ నువ్వే నా స్వీటీ అంటూ సాగుతున్న ఈ పాటను రామజోగయ్య శాస్త్రి రాయగా.. మహతిస్వరసాగర్, విజయ్ ప్రకాశ్, సంజన కల్మంజే పాడారు. తమన్నా, చిరుపై వచ్చే ఈ పాటను స్విట్జర్లాండ్‌లో షూట్ చేసినట్టు ఇప్పటికే అప్‌డేట్ ఇచ్చేశాడు చిరంజీవి. ఈ సాంగ్ సినిమాకు హైలెట్‌గా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు మేకర్స్.ఈ చిత్రానికి మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నాడు. చిరంజీవి సోదరి పాత్రలో నేషనల్ అవార్డ్ విన్నింగ్ బ్యూటీ కీర్తిసురేశ్ నటిస్తోంది. భోళా శంకర్ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, క్రియేటివ్ కమర్షియల్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో మురళీ శర్మ, రఘుబాబు, రావు రమేశ్, వెన్నెల కిశోర్, పీ రవి శంకర్, ప్రగతి, శ్రీముఖి, బిత్తిరి సత్తి, రష్మి గౌతమ్, ఉత్తేజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. భోళా శంకర్ ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఆగస్టు 11న గ్రాండ్‌గా విడుదల కానుంది.ఇటీవలే లాంఛ్ చేసిన భోళామేనియా,జామ్ జామ్ జజ్జనక సాంగ్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. భోళాశంకర్ కోసం చిరంజీవితోపాటు సుశాంత్ ఇతర నటీనటులు డబ్బింగ్ కార్యక్రమాలు పూర్తి చేశారు. కోల్‌కతాలోని అందమైన లొకేషన్లలో భోళా శంకర్ కీలక సన్నివేశాలను చిత్రీకరించారు.



# ధ్యానం ప్రశాంతతకి శక్తివంతమైన మార్గం

టాలీవుడ్ స్టార్ నటి సమంత కొంత కాలంపాటు సినిమాలకు బ్రేక్ ఇవ్వనున్నట్లు ఇటీవలే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. చాలా రోజుల నుంచి మయోసైటిస్ అనే డిసీజ్ తో బాధపడుతున్న సామ్.. చికిత్స కోసం కాస్త విరామం తీసుకోనున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో నటి తాజాగా తమిళనాడు కోయంబత్తూరు లోని ఈషా ఫౌండేషన్ కు వెళ్లారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ఆధ్యాత్మిక గురువు సద్గురు జగ్గీ వాసుదేవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ధ్యానం చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ఆ ఫొటోల్లో సమంత.. వైట్ డ్రెస్ వేసుకుని అందరి మధ్యలో ఎంతో సింపుల్ గా ధ్యానం చేస్తూ కనిపించారు. 'ఇప్పటి వరకూ ఎలాంటి ఆలోచనలూ రాకుండా ఎటూ కదలకుండా కూర్చోవడం అసాధ్యమనిపించింది. కానీ, ధ్యానమనేది ప్రశాంతతకి అత్యంత శక్తివంతమైన మార్గమని ఇప్పుడే తెలిసింది. ఇది సింపుల్ గా అత్యంత శక్తివంతంగా ఉంటుందని ఊహించనేలేదు' అంటూ రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఇక సామ్ ప్రొఫెషనల్ లైఫ్ కి వస్తే.. టాలీవుడ్ రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ సరసన ఖుషి చిత్రంలో నటించింది. ఈ సినిమా సెప్టెంబర్ 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. మరోవైపు బాలీవుడ్ నటుడు వరుణ్ ధావన్ తో కలిసి 'సిటాడెల్' వెబ్ సిరీస్ లోనూ నటించింది. ఈ సిరీస్ షూటింగ్ ను ఇటీవలే కంప్లీట్ చేసింది సామ్. త్వరలో ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com